PRGI No : TGMUL/25/A1386

తొలి అక్షరం

మా అక్షరమే - మీ అయుధంగా...

చీఫ్ ఎడిటర్ పస్తం సైదులు

www.tholiaksharam.com

చీఫ్ ఎడిటర్ : పస్తం సైదులు, సంపుటి : 03 సంచిక - 352 పేజీలు - 08 ఆదివారం 15 నవంబర్ 2026

తొలి పలుకు

అతి తక్కువ కాలంలో అన్ని వర్గాల్లో విశేష ఆదరణ పొందుతున్న తొలి అక్షరం దినపత్రిక నిష్పక్షపాత విశ్వసనీత సమాచారంతో డిజిటల్ రంగంలో అగ్రస్థానంలోకి అడుగుపెడుతున్న తరుణంలో పాఠక మహాశయుల ఆదరాభిమానం మన్నిన్ని పొందుతూ దూసుకుపోతున్న తొలి అక్షరం తెలుగు దినపత్రిక సూర్యోదయంతో పాటే పాఠకుల ముందుకు వస్తూ రాష్ట్రస్థాయిలో దేశస్థాయిలో ప్రపంచ స్థాయిలోని సమాజంలోని అన్ని రంగాల్లోని సంబంధిత అంశాలపై సమాచార వ్యాప్తిలో ముందుంటుంది. ఎప్పటికప్పుడు సమాచారాన్ని ముందు ఉంచడంలో తొలి అక్షరం దినపత్రిక అనేక మంది పాఠకుల ఆధార అభిమానాలు పొందుతుండడం విశేషంగా భావిస్తూ.. ఇదేవిధంగా పాఠకులు ఆదరాభిమానాలు ఇలాగే కొనసాగాలని ఆశిస్తూ....

- పి.సైదులు ఎడిటర్ తొలి అక్షరం దినపత్రిక

తెలంగాణ కాంగ్రెస్ పగ్గాలు బీఎం సందీప్‌కు...

మీనాక్షి నటరాజన్ స్థానంలో నియామకం

తక్షణమే అమల్లోకి వచ్చిన నిర్ణయం



పోరాట పటిమలో తెలంగాణ గ్రేహౌండ్స్

● అంతర్గత భద్రతలో ప్రత్యేక గుర్తింపు.. శిక్షణ, పోరాట నైపుణ్యాల్లో దేశానికే ఆదర్శం ● గ్రేహౌండ్స్, ఆక్టోపస్ బలగాలను మరింత బలోపేతం చేయాలి: డీజీపీ సీవీ ఆనంద్





గిగ్ కార్మికుల సంక్షేమానికి భరోసా



● రూ.5 లక్షల ప్రమాద బీమా, రూ.10 లక్షల ఆరోగ్య బీమా.. ప్రతి డెలివరీపై 1 శాతం సంక్షేమ నిధికి జమ ● గిగ్ వర్కర్ల సామాజిక భద్రత, సంక్షేమ పథకం ప్రారంభోత్సవంలో రాహుల్ గాంధీ



న్యాయంతోనే సమాజంలో సమానత్వం సాధ్యం

- రాజ్యాంగ విలువల పరిరక్షణకు న్యాయవాదులు కృషి చేయాలి: మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్



పెట్టుబడులకు తెలంగాణలో భరోసా

పాలసీల్లో మార్పులు లేవు.. పెట్టుబడిదారులకు పూర్తి రక్షణ

2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థ లక్ష్యం

ఆస్పత్రుల నిర్మాణానికి రూ.12 వేల కోట్లు ఖర్చు: సీఎం రేవంత్‌రెడ్డి

తొలి అక్షరం/హైదరాబాద్,నవంబర్ 14: తెలంగాణలో పెట్టుబడిదారుల పట్ల ఎలాంటి వివక్ష లేదని, పారిశ్రామిక విధానాల్లోనూ ఎటువంటి గందరగోళం లేదని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. పెట్టుబడులకు అనుకూల వాతావరణం కల్పిస్తున్నామని, ధైర్యంగా పెట్టుబడులు పెట్టాలని పారిశ్రామికవేత్తలకు మిగతా2లో...

తెలంగాణ అభివృద్ధికి చేయూతనివ్వండి

● పెట్టుబడులు, ఆవిష్కరణలకు ప్రపంచవ్యాప్తంగా ప్రచారం కల్పించాలి: మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి



తొలి అక్షరం/హైదరాబాద్,నవంబర్ 14: తెలంగాణ రాష్ట్రంలో అభివృద్ధి, పెట్టుబడులు, ఆవిష్కరణలు, అంతర్జాతీయ భాగస్వామ్య అవకాశాలను ప్రపంచ దేశాలకు పరిచయం చేయాలని రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అంతర్జాతీయ ప్రతినిధులకు పిలుపునిచ్చారు. హైదరాబాద్‌లో నిర్వహించిన భారత్ సమ్మిట్-2.0లో పాల్గొన్న ప్రతినిధులంతా తమ తమ దేశాలకు తిరిగి వెళ్లిన తర్వాత తెలంగాణకు రాయబారులుగా వ్యవహరించాలని కోరారు. రాష్ట్రంలో మిగతా2లో...



ముగ్గురు ఎమ్మెల్సీలకు ఘన వీడ్కోలు

- ప్రజాసేవలో వారి పాత్ర అభినందనీయం: మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి

సమానత్వ సమాజానికి సంస్కృతే పునాది

● మానవీయ విలువల పరిరక్షణకు పిలుపు ● మంత్రి జూపల్లి కృష్ణారావు



తొలి అక్షరం/హైదరాబాద్,నవంబర్ 14: శాంతియుత, సమానత్వ సమాజ నిర్మాణానికి సంస్కృతి, మానవీయ విలువలే పునాదిగా నిలుస్తాయని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. సమాజంలో ఘర్షణలకు బదులుగా చర్చలు, హింసకు బదులుగా అహింసా మార్గాన్ని అనుసరించాలని పిలుపునిచ్చారు. అన్ని వర్గాలకు సామాజిక న్యాయం, ఆర్థిక సమానత్వం, సమాన అవకాశాలు కల్పించినప్పుడే సమగ్ర అభివృద్ధి సాధ్యమవుతుందని పేర్కొన్నారు. హైదరాబాద్‌లో నిర్వహించిన భారత్ సమ్మిట్-2026లో 'తెలంగాణ రైజింగ్ సంస్కృతి, సమాజం' అంశంపై జరిగిన చర్చలో మంత్రి మాట్లాడారు. ప్రపంచవ్యాప్తంగా యుద్ధాలు, ఘర్షణలు, వివక్ష కారణంగా సామాన్య ప్రజలు ఇబ్బందులు మిగతా2లో...

సామాజిక న్యాయంతోనే తెలంగాణ ప్రగతి

● ప్రపంచంతో అనుసంధానమవుతూనే ప్రజల ఆత్మగౌరవానికి పెద్దపీట ● 'అవర్ వరల్డ్ ఇన్‌స్టిట్యూట్'ను గ్లోబల్ థింక్‌ట్యాంక్‌గా తీర్చిదిద్దుతాం ● భారత్ సమ్మిట్ ముగింపు వేడుకల్లో మంత్రి శ్రీధర్‌బాబు



తొలి అక్షరం/హైదరాబాద్,నవంబర్ 14: ప్రపంచంతో అనుసంధానమవుతూనే సామాజిక న్యాయానికి కట్టుబడి ఉండొచ్చని, అభివృద్ధి, సంక్షేమం, ప్రజల ఆత్మగౌరవం కలిసే ముందుకు సాగవచ్చని తెలంగాణ రాష్ట్రం నిరూపిస్తోందని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు అన్నారు. అంతర్జాతీయ అంశాలపై పరిశోధన, విధానపరమైన చర్చలు, ప్రపంచ సమస్యలకు పరిష్కార మార్గాల అన్వేషణకు 'అవర్ వరల్డ్ ఇన్‌స్టిట్యూట్'ను శక్తిమంతమైన అంతర్జాతీయ ఆలోచనా వేదికగా తీర్చిదిద్దుతామని తెలిపారు. శనివారం హైదరాబాద్‌లోని హెచ్ఐసీసీలో నిర్వహించిన 'భారత్ సమ్మిట్-2026' ముగింపు వేడుకల్లో మంత్రి పాల్గొన్నారు. మిగతా2లో...

విలక్షణ నటుడు గిరిబాబు కన్నుమూత

- 600కుపైగా చిత్రాల్లో నటన.. సినీ ప్రముఖుల నివాళులు



గిగ్ కార్మికుల సంక్షేమానికి భరోసా

తొలి అక్షరం/హైదరాబాద్,నవంబర్ 14: గిగ్ కార్మికులకు భద్రత, సామాజిక రక్షణ కల్పించడంతో పాటు వారిని ఆర్థిక వ్యవస్థలో భాగస్వాములుగా చేయడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని లోక్‌సభలో ప్రతిపక్ష నేత, కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ అన్నారు. గిగ్ కార్మికులను వెట్టి చాకిరీ చేసే కూలీలుగా మార్చాలనేది బీజేపీ, ఆర్ఎస్ఎస్ భావజాలమని విమర్శించారు. కార్మికుల శ్రమ ఫలితాలు అంబానీ, అదానీ వంటి పారిశ్రామికవేత్తలకు, ఉబర్, ఓలా వంటి సంస్థలకు దక్కాలని బీజేపీ కోరుకుంటోందని ఆరోపించారు. గిగ్ కార్మికులు దేశ ఆర్థిక వ్యవస్థకు పునాది, ఆధారమని, వారికి కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. శనివారం హైదరాబాద్‌లో నిర్వహించిన తెలంగాణ గిగ్ వర్కర్ల సామాజిక భద్రత, సంక్షేమ పథకం ప్రారంభోత్సవ సభలో రాహుల్ గాంధీ ప్రసంగించారు. 21వ శతాబ్దం డేటా శతాబ్దమని, ప్రపంచవ్యాప్తంగా ప్రముఖ సంస్థలు డేటా ఆధారంగానే కార్యకలాపాలు నిర్వహిస్తున్నాయని తెలిపారు. అయితే దేశంలోని గిగ్ కార్మికులకు తమ పనికి సంబంధించిన సమాచారం అందుబాటులో ఉండటం లేదన్నారు. తాము ఎన్ని పనులు చేశాం, ఎన్ని డెలివరీలు పూర్తి చేశాం, ఎంత సమయం వెచ్చించాం, ఎంత ఆదాయం వచ్చింది అనే వివరాలను తెలుసుకునే అవకాశం గతంలో లేదని పేర్కొన్నారు. తెలంగాణ ప్రభుత్వం తీసుకొచ్చిన చట్టం ద్వారా గిగ్ కార్మికులకు తమ డేటాపై హక్కు లభిస్తుందని తెలిపారు.

వారు చేసిన పనులు, పూర్తి చేసిన రైడ్లు, డెలివరీలు, ప్రతి లావాదేవీకి జమ అయిన మొత్తం వివరాలు వారి మొబైల్ ఫోన్లలో అందుబాటులో ఉంటాయని చెప్పారు. దీంతో కార్మికులు తమ పని, ఆదాయానికి సంబంధించిన పూర్తి సమాచారాన్ని స్వయంగా పరిశీలించుకోవచ్చని వివరించారు.

గతంలో ఇచ్చిన హామీ మేరకు గిగ్ కార్మికుల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం చర్యలు చేపట్టిందని రాహుల్ గాంధీ తెలిపారు. కార్మికులు పని మధ్యలో విశ్రాంతి తీసుకునేందుకు వైపై సౌకర్యంతో కూడిన ప్రత్యేక విశ్రాంతి కేంద్రాలు (రెస్ట్ జోన్లు) ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడించారు. హైదరాబాద్‌తో పాటు రాష్ట్రంలోని అన్ని నగరాల్లో వీటిని నిర్మించనున్నట్లు చెప్పారు. ప్రతి గిగ్ కార్మికుడికి రూ. 5 లక్షల ప్రమాద బీమా, రూ. 10 లక్షల ఆరోగ్య బీమా కల్పించనున్నట్లు ప్రకటించారు.

గిగ్ కార్మికులకు దీర్ఘకాలిక సామాజిక భద్రత కల్పించే ఉద్దేశంతో ప్రతి డెలివరీపై ఒక శాతం మొత్తాన్ని వారి సంక్షేమ నిధికి జమ చేయనున్నట్లు తెలిపారు. ఆయా కంపెనీలు ప్రతి లావాదేవీపై ఈ మొత్తాన్ని తెలంగాణ గిగ్ వర్కర్స్ బోర్డులో జమ చేయాల్సి ఉంటుందని, అనంతరం బోర్డు ద్వారా ఆ నిధులు నేరుగా కార్మికుల బ్యాంకు ఖాతాలకు చేరుతాయని వివరించారు. అంతకుముందు శిల్పారామం నుంచి జయభేరి గ్రౌండ్ వరకు గిగ్ కార్మికులతో కలిసి రాహుల్ గాంధీ బైక్ ర్యాలీలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, పీసీసీ అధ్యక్షుడు మహేష్‌కుమార్ గౌడ్, మంత్రులు, ఏఐసీసీ నాయకులు పాల్గొన్నారు.

పెట్టుబడులకు తెలంగాణలో భరోసా

(మొదటి పేజీ తరువాయి)

పిలుపునిచ్చారు. పెట్టుబడులకు ప్రభుత్వం పూర్తి రక్షణ కల్పిస్తుందని భరోసా ఇచ్చారు. శనివారం హైదరాబాద్‌లోని తాజ్ కృష్ణలో పబ్లిక్ హెల్త్ సైన్సెస్ సంస్థ (పీహెచ్ఎఫ్ఐ) క్యాంపస్ నిర్మాణ పనులకు సీఎం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. పీవీ నరసింహారావు ప్రారంభించిన ఆర్థిక సంస్కరణల విధానాలను కొనసాగిస్తున్నామని తెలిపారు. చంద్రబాబు, వైఎస్ రాజశేఖరరెడ్డి, కేసీఆర్ ప్రభుత్వాలు తీసుకొచ్చిన పారిశ్రామిక విధానాలను కూడా ముందుకు తీసుకెళ్తున్నామని చెప్పారు. అనుమతులు, భూములు, నీరు వంటి అవసరాలను దృష్టిలో ఉంచుకుని పెట్టుబడిదారులకు అనుకూలమైన విధానాలు రూపొందించామని పేర్కొన్నారు. 2034 నాటికి తెలంగాణ ఆర్థిక వ్యవస్థను ఒక ట్రిలియన్ డాలర్లకు, 2047 నాటికి మూడు ట్రిలియన్ డాలర్లకు చేర్చడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని వెల్లడించారు. ప్రపంచస్థాయి దిగ్గజ కంపెనీలను రాష్ట్రానికి ఆహ్వానిస్తున్నామని, డిసెంబర్ 7, 8, 9 తేదీల్లో గ్లోబల్ సమ్మిట్ నిర్వహించనున్నట్లు తెలిపారు. హైదరాబాద్‌కు పెట్టుబడులు, అంతర్జాతీయ గుర్తింపు రావడంలో ఐఎస్‌బీ, నల్సార్ వంటి విద్యాసంస్థలు కీలక పాత్ర పోషిస్తున్నాయని సీఎం అన్నారు. పేదలకు అత్యాధునిక వైద్యం అందించేందుకు టిమ్స్ ఆస్పత్రులతోపాటు గోషామహల్‌లో ఉస్మానియా ఆస్పత్రిని కొత్తగా నిర్మిస్తున్నామని తెలిపారు. వీటి నిర్మాణానికి రూ. 12 వేల కోట్లు ఖర్చు చేస్తున్నట్లు వెల్లడించారు. హైదరాబాద్‌లో ప్రపంచస్థాయి విశ్వవిద్యాలయాలు తమ శాఖలను ప్రారంభిస్తున్నాయని, స్థానిక విద్యార్థులకు అంతర్జాతీయ స్థాయి విద్య ఇక్కడే అందుబాటులోకి వస్తోందని పేర్కొన్నారు. పీహెచ్ఎఫ్ఐ క్యాంపస్ కూడా హైదరాబాద్‌కు మరింత గుర్తింపు తీసుకొస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

ముగ్గురు ఎమ్మెల్సీలకు ఘన వీడ్కోలు

తొలి అక్షరం/హైదరాబాద్,నవంబర్ 14: తెలంగాణ శాసన మండలిలో గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీలుగా కొనసాగిన గోరేటి వెంకన్న, బస్వరాజ్ సారయ్య, బొగ్గారపు దయానంద్‌ల పదవీకాలం ముగిసింది. ఈ సందర్భంగా శనివారం అసెంబ్లీ కౌన్సిల్ హాల్‌లో వారికి ఘనంగా సన్మానం నిర్వహించారు. శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాశ్, చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి, శాసన మండలి ప్రతిపక్ష నేత సిరికొండ మధుసూదనాచారి తదితరులు పాల్గొని అభినందించారు. ఈ సందర్భంగా స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ మాట్లాడుతూ.. ఇది వీడ్కోలు సమావేశం కాదని, జ్ఞాపకాలను గుర్తుచేసుకునే సమావేశమని అన్నారు.

పదవులు శాశ్వతం కాకపోయినా ప్రజలకు చేసిన సేవలు చిరస్థాయిగా నిలిచిపోతాయని పేర్కొన్నారు. ఎమ్మెల్సీలుగా వారు మాట్లాడిన ప్రతి మాట ప్రజల గొంతుకగా మారిందని, లేవనెత్తిన అంశాలు ప్రజా సమస్యల పరిష్కారానికి దోహదపడ్డా యని కొనియాడారు.

మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి మాట్లాడుతూ.. గోరేటి వెంకన్న, బస్వరాజ్ సారయ్య, దయానంద్ శాసన మండలిలో ప్రజా సమస్యలపై గళం వినిపిస్తూ బాధ్యతాయుతమైన ప్రజాప్రతినిధులుగా రాణించారని ప్రశంసించారు. వారు ఎమ్మెల్సీ పదవుల నుంచి మాత్రమే విరమిం చుకున్నారని, ప్రజాసేవ నుంచి కాదని అన్నారు. చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి మాట్లాడుతూ.. ముగ్గురు ఎమ్మెల్సీలు మండలిలో గౌరవప్రదంగా, హుందాగా వ్యవహరించారని, ప్రభుత్వానికి విలువైన సలహాలు, సూచనలు అందించా రని తెలిపారు. భావితరాల ప్రజా ప్రతినిధులకు మార్గదర్శకులుగా నిలిచారని పేర్కొ న్నారు. ప్రభుత్వ విప్ బల్మూరి వెంకట్, ఎమ్మెల్సీలు వాణీదేవి, కోటిరెడ్డి, అంజిరెడ్డి, దేశపతి శ్రీనివాస్, ఏవీఎన్ రెడ్డి, భానుప్రసాద్ రావు పాల్గొన్నారు.

పోరాట పటిమలో తెలంగాణ గ్రేహౌండ్స్

అంతర్గత భద్రతలో ప్రత్యేక గుర్తింపు.. శిక్షణ, పోరాట నైపుణ్యాల్లో దేశానికే ఆదర్శం

గ్రేహౌండ్స్, ఆక్టోపస్ బలగాలను మరింత బలోపేతం చేయాలి: డీజీపీ సీవీ ఆనంద్



తొలి అక్షరం/హైదరాబాద్,నవంబర్ 14: తెలంగాణ గ్రేహౌండ్స్ దేశంలోని ఇతర రాష్ట్రాల ప్రత్యేక పోలీసు బలగాలకు ఆదర్శంగా నిలుస్తున్నాయని డీజీపీ సీవీ ఆనంద్ అన్నారు. అంతర్గత భద్రత పరిరక్షణలో గ్రేహౌండ్స్, ఆక్టోపస్ బలగాలు అందిస్తున్న సేవలు ప్రశంసనీయమని కొనియాడారు. ప్రత్యేక శిక్షణ, క్రమశిక్షణ, ఆధునిక పోరాట నైపుణ్యాలతో ఈ బలగాలు జాతీయ స్థాయిలో ప్రత్యేక గుర్తింపు పొందాయని తెలిపారు. గ్రేహౌండ్స్ పనితీరు, శిక్షణ విధానాలు దేశంలోని ఇతర రాష్ట్రాలు ప్రత్యేక పోలీసు విభాగాలను ఏర్పాటు చేసుకోవడానికి స్ఫూర్తిగా నిలిచాయని పేర్కొన్నారు. రాజేంద్రనగర్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన ఎస్పీఎస్ ఓఓడీఏ షూట్ హౌస్‌ను శనివారం డీజీపీ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 1980వ దశకం నుంచి మావోయిస్టు కార్యకలాపాలను ఎదుర్కోవడంలో గ్రేహౌండ్స్ కీలక పాత్ర పోషిస్తున్నాయని గుర్తుచేశారు. అటవీ ప్రాంతాల్లో క్లిష్టమైన పరిస్థితులను ఎదుర్కొంటూ ప్రత్యేక కార్యాచరణ నైపుణ్యాలతో విధులు నిర్వహిస్తున్నాయని చెప్పారు. భద్రతా సవాళ్లను సమర్థంగా ఎదుర్కొనేందుకు సిబ్బందికి నిరంతరం శిక్షణ అందించాలని అధికారులకు సూచించారు. గ్రేహౌండ్స్ బలగాల్లో కనీసం 700 మంది సిబ్బంది ఉండేలా చర్యలు తీసుకోవాలని డీజీపీ అధికారులను ఆదేశించారు. కరైగుట్టలతో పాటు ఇతర అటవీ ప్రాంతాల్లో నిరంతర శిక్షణ కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. అటవీ ప్రాంతాల్లో ఎదురయ్యే సవాళ్లను అధిగమించడంతో పాటు ఉగ్రవాద దాడులు, హైజాకింగ్ వంటి అత్యవసర పరిస్థితులను సమర్థంగా ఎదుర్కొనేలా కమాండోలకు ప్రత్యేక శిక్షణ అందించాలని చెప్పారు. ఎలాంటి పరిస్థితులు ఎదురైనా తక్షణమే స్పందించే సామర్థ్యాన్ని పెంపొందించుకోవాలని స్పష్టం చేశారు. **శిక్షణలో ఆధునిక పద్ధతులకు ప్రాధాన్యం**పోలీసు బలగాల సామర్థ్యాన్ని పెంచడంలో నిరంతర శిక్షణ కీలకమని డీజీపీ పేర్కొన్నారు. ఆయుధాల వినియోగం, శారీరక దృఢత్వం, వ్యూహాత్మక ఆలోచన, క్షేత్రస్థాయి కార్యాచరణలో సిబ్బంది మరింత నైపుణ్యం సాధించాలని సూచించారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకుంటూ మారుతున్న భద్రతా పరిస్థితులకు అనుగుణంగా శిక్షణ విధానాలను మెరుగుపరచాలని అధికారులకు తెలిపారు. 'ఎప్పుడైనా.. ఎలాంటి పరిస్థితుల్లోనైనా.. చర్యలకు సిద్ధం' అనే లక్ష్యంతో బలగాలు పనిచేయాలని పిలుపునిచ్చారు. **జాతీయ స్థాయి పోటీల్లో ప్రథమ స్థానమే లక్ష్యం**వచ్చే ఏడాది ఫిబ్రవరి 2 నుంచి రాజస్థాన్‌లోని జోధ్‌పూర్‌లో జరగనున్న అఖిల భారత పోలీస్ కమాండో పోటీల్లో తెలంగాణ బలగాలు ప్రథమ స్థానం సాధించాలని డీజీపీ ఆకాంక్షించారు. గతంలో నిర్వహించిన పోటీల్లో తెలంగాణ బలగాలు నాలుగో స్థానంలో నిలిచాయని గ్రేహౌండ్స్, ఆక్టోపస్ విభాగాల అధిపతి డాక్టర్ అనిల్‌కుమార్ తెలిపారు. ఈసారి మెరుగైన ఫలితాలు సాధించేందుకు సిబ్బందికి ప్రత్యేక శిక్షణ అందిస్తున్నామని వివరించారు. పోటీల్లో పాల్గొనే కమాండోలు అన్ని విభాగాల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచేలా ప్రణాళికాబద్ధంగా సిద్ధం చేస్తున్నామని పేర్కొన్నారు. **అమర పోలీసుల పేరుతో షూట్ హౌస్**రాజేంద్రనగర్‌లో ఏర్పాటు చేసిన నూతన షూట్ హౌస్‌కు విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన పోలీసు సిబ్బంది సందీప్, పవన్, శ్రీధర్‌ల జ్ఞాపకార్థం వారి పేరును పెట్టారు. ఈ శిక్షణ కేంద్రాన్ని అత్యవసర పరిస్థితుల్లో వేగంగా నిర్ణయాలు తీసుకుని చర్యలు చేపట్టేలా రూపొందించారు. పరిశీలించడం, పరిస్థితులను అంచనా వేయడం, నిర్ణయం తీసుకోవడం, చర్యలు చేపట్టడం అనే నాలుగు దశలతో కూడిన ఓఓడీఏ విధానంలో శిక్షణ అందించనున్నారు. ఈ కేంద్రం ద్వారా కమాండోలకు వాస్తవ పరిస్థితులను పోలిన శిక్షణ అందించడంతో పాటు క్లిష్టమైన సందర్భాల్లోనూ సమర్థంగా వ్యవహరించే నైపుణ్యాలను పెంపొందించనున్నారు. కార్యక్రమంలో పలువురు పోలీసు ఉన్నతాధికారులు, గ్రేహౌండ్స్, ఆక్టోపస్ సిబ్బంది పాల్గొన్నారు.

న్యాయంతోనే సమాజంలో సమానత్వం సాధ్యం

తొలి అక్షరం/హైదరాబాద్,నవంబర్ 14: న్యాయ విద్యార్థులు న్యాయశాస్త్రంతో పాటు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంపై పట్టు సాధించాలని మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ సూచించారు. ఆంధ్ర విశ్వవిద్యాలయం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ న్యాయ కళాశాల ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన జస్టిస్ కె. రామస్వామి స్మారకోపన్యాసంలో ఆయన పాల్గొన్నారు. నిస్సహాయుల పక్షాన నిలబడి నిర్భయంగా సత్యాన్ని సమర్థించాలని, ప్రతి ఒక్కరికీ సమాన న్యాయం అందేలా కృషి చేయాలని పిలుపునిచ్చారు. డిజిటల్ సాంకేతికత, కృత్రిమ మేధతో న్యాయరంగంలో కొత్త అవకాశాలు ఏర్పడుతున్నాయని, ఏఐ ద్వారా లభించే సమాచారాన్ని ప్రామాణిక ఆధారాలతో ధ్రువీకరించుకోవాలని సూచించారు. ఏఐ వినియోగంలో మానవ పర్యవేక్షణ తప్పనిసరని స్పష్టం చేశారు. సాంకేతికత ఎంత అభివృద్ధి చెందినా మానవత్వం, నైతిక విలువలు, రాజ్యాంగ హక్కుల పరిరక్షణకు ప్రాధాన్యం ఇవ్వాలని అన్నారు. ఈ సందర్భంగా విశ్వవిద్యాలయంలో న్యాయబంధు (ప్రోబోనో) క్లబ్‌ను ప్రారంభించారు. కార్యక్రమంలో వీసీ ఆచార్య జి.పి. రాజశేఖర్, ఇతర అధికారులు, న్యాయవాదులు, విద్యార్థులు పాల్గొన్నారు.

విలక్షణ నటుడు గిరిబాబు కన్నుమూత

తొలి అక్షరం/హైదరాబాద్,నవంబర్ 14: తెలుగు సినీ పరిశ్రమలో విలక్షణ నటుడిగా గుర్తింపు పొందిన సీనియర్ నటుడు గిరిబాబు (80) కన్నుమూశారు. కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన హైదరాబాద్‌లోని కొండాపూర్ ప్రైవేటు ఆస్పత్రిలో చికిత్స పొందుతూ శనివారం తుదిశ్వాస విడిచారు. 1946 జూన్ 8న ప్రకాశం జిల్లా రావినూతలలో జన్మించిన గిరిబాబు అసలు పేరు యర్రా శేషగిరిరావు. 1973లో 'జగమే మాయ' చిత్రంతో సినీ రంగ ప్రవేశం చేశారు. హీరోగా, విలన్‌గా, క్యారెక్టర్ ఆర్టిస్టుగా ఐదు దశాబ్దాల పాటు 600కుపైగా చిత్రాల్లో నటించారు. నటుడిగానే కాకుండా నిర్మాతగా, దర్శకుడిగా కూడా రాణించారు. జయభేరి పతాకంపై పలు చిత్రాలను నిర్మించారు. గిరిబాబు మృతిపట్ల చిరంజీవి, మోహన్‌బాబు, బాలకృష్ణ, పవన్ కల్యాణ్ తదితర సినీ ప్రముఖులు సంతాపం వ్యక్తం చేశారు. హైదరాబాద్ ఫిల్మ్ ఛాంబర్‌లో అభిమానుల సందర్శనార్థం భౌతికకాయాన్ని ఉంచిన అనంతరం స్వగ్రామమైన రావినూతలకు తరలించారు. ఆదివారం అక్కడ అంత్యక్రియలు నిర్వహించనున్నారు.

తెలంగాణ కాంగ్రెస్ పగ్గాలు బీఎం సందీప్‌కు...

తొలి అక్షరం/హైదరాబాద్,నవంబర్ 14: తెలంగాణ కాంగ్రెస్ పార్టీ వ్యవహారాల నూతన ఇన్‌చార్జిగా బీఎం సందీప్‌ను కాంగ్రెస్ అధిష్ఠానం నియమించింది. ఇప్పటివరకు ఈ బాధ్యతలు నిర్వహించిన మీనాక్షి నటరాజన్ స్థానంలో ఆయనకు అవకాశం కల్పించింది. ఈ నియామకం తక్షణమే అమల్లోకి వస్తుందని ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ అధికారిక ప్రకటన విడుదల చేశారు. రాష్ట్రంలో పార్టీ కార్యక్రమాల పర్యవేక్షణ, నాయకుల మధ్య సమన్వయం, సంస్థాగత బలోపేతం వంటి బాధ్యతలను సందీప్ నిర్వహించనున్నారు. గతంలో ఆయన కాంగ్రెస్ జాతీయ కార్యదర్శిగా, మహారాష్ట్ర, గుజరాత్ రాష్ట్రాల్లో పార్టీ సంస్థాగత బాధ్యతల్లో పనిచేశారు. మీనాక్షి నటరాజన్ సేవలను కాంగ్రెస్ అధిష్ఠానం ఈ సందర్భంగా అభినందించింది.

తెలంగాణ అభివృద్ధికి చేయూతనివ్వండి

(మొదటి పేజీ తరువాయి)

అందుబాటులో ఉన్న పెట్టుబడి అవకాశాలు, అభివృద్ధి ప్రణాళికలు, వివిధ రంగాల్లో ఉన్న అవకాశాలను ప్రపంచానికి వివరించాలని విజ్ఞప్తి చేశారు. తద్వారా తెలంగాణలో మరిన్ని పెట్టుబడులు రావడంతో పాటు దీర్ఘకాలిక అంతర్జాతీయ భాగస్వామ్యాలు ఏర్పడతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. హైదరాబాద్‌లో రెండు రోజులపాటు నిర్వహించిన భారత్ సమ్మిట్-2.0 ముగింపు కార్యక్రమంలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రసంగించారు. మారుతున్న ప్రపంచ వ్యవస్థలో భారతదేశ స్థానం, కృత్రిమ మేధస్సు, క్లౌడ్ కాపిటలిజం ప్రభావం, న్యాయమైన ప్రపంచ ఆర్థిక వ్యవస్థ ఆవశ్యకత, యువత భవిష్యత్తు రాజకీయాలు, దక్షిణ-దక్షిణ దేశాల సహకారం వంటి కీలక అంశాలపై సదస్సులో విస్తృతంగా చర్చలు జరిగాయని తెలిపారు. అలాగే వాతావరణ మార్పులు, అంతర్జాతీయ సంస్థల్లో సంస్కరణలు, లింగ సమానత్వం తదితర అంశాలపైనా ప్రతినిధులు తమ అభిప్రాయాలను పంచుకున్నారని పేర్కొన్నారు. వివిధ దేశాలకు చెందిన ప్రతినిధులు, నిపుణులు, మేధావుల అనుభవాలు, అభిప్రాయాలు, విభిన్న దృక్పథాలను ఒకే వేదికపైకి తీసుకురావడం ద్వారా ప్రజాస్వామ్యం, సామాజిక న్యాయం, పరస్పర సహకారంపై గంభీరమైన చర్చలకు ఈ సదస్సు అవకాశం కల్పించిందన్నారు. 'ఫార్జింగ్ ఏ న్యూ వరల్డ్' అనే ఇతివృత్తంతో నిర్వహించిన ఈ సదస్సు ప్రపంచంలో చోటుచేసుకుంటున్న మార్పులను అర్థం చేసుకోవడంతో పాటు, వాటికి అనుగుణంగా భవిష్యత్తును నిర్మించుకోవాల్సిన అవసరాన్ని చర్చించేందుకు దోహదపడిందని ఉత్తమ్ వివరించారు. అంతర్జాతీయ ప్రతినిధులు తెలంగాణ అభివృద్ధికి తమవంతు సహకారం అందించాలని కోరారు.

సామాజిక న్యాయంతోనే తెలంగాణ ప్రగతి

(మొదటి పేజీ తరువాయి)

రాహుల్ గాంధీ ఆలోచనలకు కార్యరూపం ఇచ్చేందుకే ఈ సమ్మిట్ వేదికగా 'అవర్ వరల్డ్ ఇన్‌స్టిట్యూట్'ను ప్రారంభించామని చెప్పారు. కృత్రిమ మేధ, ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో సమానత్వం, వాతావరణ మార్పులు, శాంతి, మీడియా భవిష్యత్తు, ప్రజాస్వామ్య వ్యవస్థల పనితీరు వంటి అంశాలపై జరిగిన చర్చల్లో వివిధ దేశాల ప్రతినిధులు, మేధావులు పాల్గొన్నారని వివరించారు. వివిధ దేశాల అనుభవాలు, ఆలోచనలు పరస్పరం పంచుకోవడానికి భారత్ సమ్మిట్ వేదికగా నిలిచిందని పేర్కొన్నారు. ప్రపంచ సమస్యలపై లోతైన పరిశోధన, విధానపరమైన చర్చలకు ఈ సంస్థ దోహదపడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. డిసెంబర్ 7 నుంచి 9 వరకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించనున్న 'తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ 2.0'కు దేశ, విదేశీ ప్రతినిధులు హాజరుకావాలని శ్రీధర్‌బాబు ఆహ్వానించారు.

సమానత్వ సమాజానికి సంస్కృతే పునాది

(మొదటి పేజీ తరువాయి)

ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆర్థిక అభివృద్ధి ఫలాలు కొద్దిమందికే పరిమితం కాకుండా రైతులు, కార్మికులు, యువత, బలహీన వర్గాలకు చేరాలని అన్నారు. సంస్కృతి అంటే కేవలం కళలు, సంగీతం, నృత్యాలు, పండుగలు మాత్రమే కాదని, ప్రజల జీవన విధానం, ఆలోచనలు, విశ్వాసాలు, సంప్రదాయాల సమాహారమని వివరించారు. భారతీయ నాగరికత, వారసత్వ విలువలను కాపాడుతూ భవిష్యత్తు తరాలకు అందించాల్సిన బాధ్యత అందరిపైనా ఉందన్నారు. మహాత్మా గాంధీ బోధించిన అహింస, సరళ జీవనం, శాంతియుత సహజీవన సూత్రాలు నేటి సమాజానికి ఎంతో అవసరమని పేర్కొన్నారు. **కళలతో సామాజిక చైతన్యం** ప్రభుత్వం చేపడుతున్న ప్రభాత భేరి కార్యక్రమం ద్వారా జానపద కళలు, సంగీతం, నాటకాలతో ప్రజల్లో సామాజిక సమస్యలపై అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. మాదకద్రవ్యాల వినియోగం, వరకట్నం, గృహహింస, ఆన్‌లైన్ బెట్టింగ్, సైబర్ మోసాలపై ప్రజలను చైతన్యపరుస్తున్నామని చెప్పారు. కళాకారులను ప్రోత్సహించడంతో పాటు సాంస్కృతిక వారసత్వాన్ని పరిరక్షించాలని మంత్రి సూచించారు. వివిధ దేశాల మధ్య సాంస్కృతిక మార్పిడి, కళాకారుల పరస్పర సహకారం, వారసత్వ పరిరక్షణ కార్యక్రమాలను విస్తరించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ ఎం. కోదండరామ్, డాక్టర్ అలేఖ్య పుంజాల, ప్రొఫెసర్ అజయ్ గుడవర్తి, సందీప్ దీక్షిత్, ప్రొఫెసర్ అపూర్వానంద్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులే ఉపాధ్యాయులు.. అధికారులుగా అవతారం!

- కృష్ణవేణి పాఠశాలలో ఘనంగా స్వపరిపాలన దినోత్సవం





తొలి అక్షరం/చౌటుప్పల్: నవంబర్ 14: బాలల దినోత్సవాన్ని పురస్కరించుకుని చౌటుప్పల్ మున్సిపాలిటీ కేంద్రంలోని కృష్ణవేణి పాఠశాలలో స్వపరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులు, ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారుల పాత్రలు పోషిస్తూ తమ ప్రతిభను చాటుకున్నారు.టీ. తేజశ్రీ ప్రధానోపాధ్యాయురాలిగా, ఈ. హరిణి ఎమ్మెల్యేగా, డి. దుర్గాప్రసాద్ ఎంపీగా, జి. అక్షర కలెక్టర్‌గా బాధ్యతలు చేపట్టి ఆయా పాత్రల్లో ఒదిగిపోయారు. ఉపాధ్యాయులుగా మారిన విద్యార్థులు తరగతి గదుల్లో తోటి విద్యార్థులకు పాఠాలు బోధిస్తూ సందడి చేశారు. వివిధ అధికారులుగా వ్యవహరించిన విద్యార్థులు పరిపాలనా విధానాలపై అవగాహన పెంపొందించుకున్నారు.ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ గుత్త గోపాల్ రెడ్డి మాట్లాడుతూ.. విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు, ఆత్మవిశ్వాసం, బాధ్యతాయుతమైన ఆలోచనా విధానాన్ని పెంపొందించడమే స్వపరిపాలన దినోత్సవం ముఖ్య ఉద్దేశమని తెలిపారు. ఇలాంటి కార్యక్రమాల ద్వారా విద్యార్థులకు బోధన, పరిపాలన, నాయకత్వ నైపుణ్యాలపై ప్రత్యక్ష అవగాహన కలుగుతుందని పేర్కొన్నారు. పుస్తక జ్ఞానంతో పాటు ఆచరణాత్మక అనుభవం కూడా విద్యార్థుల భవిష్యత్తుకు ఎంతో దోహదపడుతుందని అన్నారు.విద్యార్థులు వివిధ హోదాల్లో బాధ్యతలు నిర్వహిస్తూ ఉత్సాహంగా పాల్గొనడంతో పాఠశాలలో పండుగ వాతావరణం నెలకొంది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ రమేష్, అధ్యాపక బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

చండూరులో అయ్యప్ప స్వామి మాలధారణ స్వీకరించిన ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి

- ఎమ్మెల్యేతో పాటు అయ్యప్ప దీక్ష చేపట్టిన చౌటుప్పల్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ పబ్బు శ్రీకాంత్ గౌడ్



తొలి అక్షరం/చౌటుప్పల్, నవంబర్ 14: మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అయ్యప్ప స్వామి దీక్షను స్వీకరించారు. శనివారం తెల్లవారుజామున 5 గంటలకు చండూరు పట్టణంలోని శ్రీశ్రీశ్రీ హరిహర పుత్ర అయ్యప్ప స్వామి ఆలయంలో భక్తిశ్రద్ధలతో అయ్యప్ప స్వామి మాలధారణ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డితో పాటు చౌటుప్పల్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ పబ్బు శ్రీకాంత్ గౌడ్ సైతం అయ్యప్ప స్వామి మాలను ధరించి దీక్షను స్వీకరించారు. స్వామివారి ఆశీస్సులతో మండల, నియోజకవర్గ ప్రజలు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు.స్వామియే శరణం అయ్యప్ప!

శివమాలధారులకు అన్నదానం.. బాలగాని శ్రీనివాస్ గౌడ్ స్వాతి దంపతుల సేవాభావం

- కార్తీకమాసం సందర్భంగా శ్రీ మోక్ష లింగేశ్వర స్వామి ఆలయంలో అన్నదాన కార్యక్రమం



తొలి అక్షరం/చౌటుప్పల్:నవంబర్ 14: కార్తీకమాసాన్ని పురస్కరించుకొని చౌటుప్పల్ మండలంలోని వలిగొండ రోడ్డులో ఉన్న శ్రీ మోక్ష లింగేశ్వర స్వామి దేవాలయంలో శివమాలధారణ చేసిన స్వాములకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని బాలగాని శ్రీనివాస్ గౌడ్, స్వాతి దంపతులు భక్తిశ్రద్ధలతో ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా శివమాలధారులకు అన్నప్రసాదం అందించి తమ భక్తిభావాన్ని, సేవాగుణాన్ని చాటుకున్నారు. కార్తీకమాసంలో శివుని పూజతో పాటు అన్నదానం చేయడం ఎంతో పుణ్యప్రదమని భక్తులు పేర్కొన్నారు. భక్తులకు అన్నదానం ఏర్పాటు చేసిన బాలగాని శ్రీనివాస్ గౌడ్, స్వాతి దంపతులను పలువురు అభినందించారు.ఈ కార్యక్రమం లో గురుస్వాములు ఆదిమూలం శంకర్, విరమళ్ళ దాస్ గౌడ్, కుక్కల నర్సింహా, శంకర్ నాయక్, దోర్నాల గజేందర్, ముప్పిడి కృష్ణ, కందగట్ల శ్రీను, పున్న శివ, భీమనగోని బాల శివుడు మరియు తదితరులు పాల్గొన్నారు.హర హర మహాదేవ.. శంభో శంకర!

రాజీవ్ ట్రస్టు భవనంలో నెహ్రూ జయంతి వేడుకలు



తొలి అక్షరం/చౌటుప్పల్: నవంబర్ 14: భారత తొలి ప్రధాని పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ జయంతిని రాజీవ్ ట్రస్టు భవనంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. నెహ్రూ ఆశయాలను కొనసాగిస్తూ దేశాభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.కార్యక్రమంలో రాజీవ్ ట్రస్టు ప్రధాన కార్యదర్శి ఎండీ ఖాయుం, మాజీ మున్సిపల్ అధ్యక్షుడు సుర్వి నర్సింహ గౌడ్, నల్ల నర్సింహ, ఆవుల ఏసు యాదవ్, సమకూర రాజయ్య, మాదాని గోపాల్, ఎండీ అజాజ్, కంచర్ల జంగయ్య, ఉదరి యాదయ్య, నిమ్మల ప్రభాకర్, సామట్ల శ్రీనివాస్, తీర్పునోరి శ్రీకాంత్, ఆవుల రాజు తదితరులు పాల్గొన్నారు.

విద్యతోనే ఉన్నత శిఖరాలకు చేరుకోవచ్చు

బాల్య వివాహాలను అరికట్టేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలి

బాలల విద్య, ఆరోగ్యం, క్రమశిక్షణకు గ్రామ పాలకవర్గం పూర్తి సహకారం

సర్పంచ్ తంగేళ్ల వెంకటేశం, ఉప సర్పంచ్ డాక్టర్.సూర్కంటి శ్రీధర్ రెడ్డి



తొలి అక్షరం/చౌటుప్పల్: నవంబర్ 14: భారత తొలి ప్రధానమంత్రి పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ జయంతి, బాలల దినోత్సవాన్ని పురస్కరించుకుని గ్రామ సర్పంచ్ తంగేళ్ల వెంకటేశం అధ్యక్షతన బాలల దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా సర్పంచ్ తంగేళ్ల వెంకటేశం మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరి జీవితంలో బాల్య దశ ఎంతో కీలకమని, విద్య ద్వారానే ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చని అన్నారు. ప్రతి విద్యార్థి విద్యతో పాటు ఆరోగ్యం, క్రమశిక్షణ, నిజాయితీని అలవర్చుకోవాలని సూచించారు. ఒక లక్ష్యాన్ని నిర్దేశించుకుని ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగి తమ గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు.గ్రామంలోని విద్యార్థులకు చదువుకు సంబంధించి ఎలాంటి అవసరాలు ఉన్నా గ్రామ పాలకవర్గం అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తుందని హామీ ఇచ్చారు. ముఖ్యంగా గ్రామంలో బాల్య వివాహాలు జరగకుండా ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని కోరారు. ఆడపిల్లలకు స్వేచ్ఛ, సమానత్వం కల్పిస్తూ వారికి ఉన్నత విద్య అందించేందుకు తల్లిదండ్రులు, గ్రామ ప్రజలు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ప్రతి ఆడబిడ్డ విద్యావంతురాలై సమాజంలో గౌరవప్రదమైన స్థానం సంపాదించేలా ప్రోత్సహించాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ డాక్టర్ సుర్కంటి శ్రీధర్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి మచ్చ గిరి, వార్డు సభ్యులు మానే రవికుమార్, గుండు శ్రీశైలం, మందోళ్లగూడెం, తూర్పుగూడెం ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులు, పాఠశాలల చైర్మన్లు, విద్యార్థులు, గ్రామ పెద్దలు, యువకులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

త్రినిటీ విద్యాసంస్థల్లో ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు

- పెద్దల పట్ల గౌరవం, కుటుంబ విలువలు పెంపొందించేందుకు తాతయ్య, నానమ్మ, అమ్మమ్మలకు పాదపూజ.. డాక్టర్ ఉజ్జిని మంజుల









తొలి అక్షరం/చౌటుప్పల్:నవంబర్ 14: కుటుంబ వ్యవస్థ గొప్పతనాన్ని, పెద్దల పట్ల గౌరవ మర్యాదలను భావితరాలకు అందించాలనే గొప్ప సంకల్పంతో త్రినిటీ విద్యాసంస్థల ఆధ్వర్యంలో వినూత్న కార్యక్రమాన్ని నిర్వహించారు. బాలల దినోత్సవాన్ని పురస్కరించుకొని రెండవ తరగతి విద్యార్థుల తల్లిదండ్రులు, అమ్మమ్మ, తాతయ్య, నానమ్మ, తాతయ్యలకు పాదపూజ కార్యక్రమాన్ని వివిఆర్ ఫంక్షన్ హాల్‌లో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా త్రినిటీ విద్యాసంస్థల ప్రిన్సిపల్ అండ్ డైరెక్టర్ డాక్టర్ ఉజ్జిని మంజుల మాట్లాడుతూ.. భారత తొలి ప్రధానమంత్రి పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ జన్మదినాన్ని బాలల దినోత్సవంగా జరుపుకోవడం సంతోషంగా ఉందన్నారు. పిల్లల్లో చిన్ననాటి నుంచే కుటుంబ విలువలు, పెద్దల పట్ల గౌరవం, ప్రేమాభిమానాలు పెంపొందించాలనే ఉద్దేశంతో ఈ పాదపూజ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పెద్దల ఆశీర్వాదాలు పిల్లల భవిష్యత్తుకు ఎంతో విలువైనవని పేర్కొన్నారు.త్రినిటీ విద్యాసంస్థల చైర్మన్ కేవీబీ కృష్ణారావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గాంధీ గ్లోబల్ ట్రస్ట్ మండల అధ్యక్షురాలు వెన్ రెడ్డి సంధ్య, 17వ వార్డు కౌన్సిలర్ చింతల ఉమామహేశ్వరి సాయిల్, 7వ వార్డు కౌన్సిలర్ కాసర్ల మంజుల శ్రీనివాస్ రెడ్డి హాజరయ్యారు. వారు జ్యోతి ప్రజ్వలన చేసి, పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి విద్యార్థులు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. నెహ్రూ ఆశయాలను కొనసాగిస్తూ దేశాభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.కార్యక్రమంలో రాజీవ్ ట్రస్టు ప్రధాన కార్యదర్శి ఎండీ ఖాయుం, మాజీ మున్సిపల్ అధ్యక్షుడు సుర్వి నర్సింహ గౌడ్, నల్ల నర్సింహ, ఆవుల ఏసు యాదవ్, సమకూర రాజయ్య, మాదాని గోపాల్, ఎండీ అజాజ్, కంచర్ల జంగయ్య, ఉదరి యాదయ్య, నిమ్మల ప్రభాకర్, సామట్ల శ్రీనివాస్, తీర్పునోరి శ్రీకాంత్, ఆవుల రాజు తదితరులు పాల్గొన్నారు.

చిత్రపటానికి పూలమాలలు వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.అనంతరం అమ్మానాన్నలు, అమ్మమ్మ తాతయ్యలు, నానమ్మ తాతయ్యలు, ఉమ్మడి కుటుంబాల ప్రాముఖ్యతను తెలియజేస్తూ విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ విశేషంగా ఆకట్టుకున్నాయి. ఆటపాటల ద్వారా తెలియజేసిన కుటుంబ విలువలను పిల్లలు తమ జీవితాల్లో అలవర్చుకోవాలని అతిథులు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు, అమ్మమ్మలు, తాతయ్యలు, నానమ్మలు, తాతయ్యలు, పాఠశాల సమన్వయకర్తలు, ఉపాధ్యాయులు, ఉపాధ్యాయినులు తదితరులు పాల్గొన్నారు.

చిన్నారుల చిరునవ్వుల్లో భవితకు కొత్త వెలుగులు.. విశ్వజనిత్ పాఠశాలలో బాలల దినోత్సవ వేడుకలు!

చాచా నెహ్రూ చిత్రపటానికి పుష్పాంజలి..

చిత్రలేఖన పోటీలతో విద్యార్థుల్లో సృజనాత్మకతకు ప్రోత్సాహం





తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో సాంబ నవంబర్ 14: బాల్యం అనేది జీవితానికి పునాది.. చిన్నారుల ఆలోచనలే రేపటి సమాజానికి మార్గదర్శకాలు. వారి కలలకు ప్రోత్సాహం అందిస్తూ, సృజనాత్మకతకు పదును పెట్టాలనే సందేశంతో పర్వతగిరిలోని లివిశ్వజనిత్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలోలి శనివారం బాలల దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. విద్యార్థుల ఉత్సాహం, ఆటపాటలు, సందడి మధ్య పాఠశాల ప్రాంగణం పండుగ వాతావరణాన్ని సంతరించుకుంది.ఈ సందర్భంగా భారత తొలి ప్రధానమంత్రి పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి విద్యార్థులు పుష్పాంజలి ఘటించారు. చిన్నారుల పట్ల ఆయనకున్న ప్రేమాభిమానాలను స్మరించుకున్నారు. అనంతరం నిర్వహించిన చిత్రలేఖన పోటీల్లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని తమ ఊహాశక్తికి రంగులు అద్దారు. అందమైన చిత్రాలను గీస్తూ తమలోని కళాత్మక ప్రతిభను ప్రదర్శించారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ శ్వేత మాట్లాడుతూ..లిబాలల దినోత్సవంగా జరుపుకోవడం వెనుక గొప్ప ఆశయం ఉందన్నారు. భారత తొలి ప్రధానమంత్రి పండిట్ జవహర్‌లాల్ నెహ్రూకు పిల్లలంటే ఎంతో ఇష్టమని, వారిని ప్రేమగా 'చాచా నెహ్రూ' అని పిలిచేవారని గుర్తుచేశారు. ఆయన జన్మదినాన్ని బాలల దినోత్సవంగా జరుపుకోవడం ద్వారా బాలల పట్ల ప్రేమను చాటడమే కాకుండా, ప్రతి చిన్నారికి విద్య, స్వేచ్ఛ, సమాన అవకాశాలు, భద్రమైన బాల్యం కల్పించాల్సిన బాధ్యతను సమాజానికి గుర్తుచేస్తున్నామని వివరించారు.బాలల దినోత్సవం అంటే కేవలం ఆటపాటలతో గడిపే వేడుక కాదని, ప్రతి చిన్నారి మనసులోని కలను గుర్తించి, ఆ కలను నిజం చేసుకునే దిశగా ప్రోత్సహించడమేనని అన్నారు. పిల్లల చేతిలో పుస్తకం పెడితే జ్ఞానం వికసిస్తుందని, వారి ఆలోచనలకు స్వేచ్ఛనిస్తే సృజనాత్మకత వెలుగులోకి వస్తుందని పేర్కొన్నారు. మార్కుల్లో విద్యార్థుల ప్రతిభకు కొలమానం కాదని, వారిలోని కళలు, క్రీడలు, ఆలోచనా విధానం, మానవీయ విలువలకు కూడా సమాన ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ప్రతి విద్యార్థి చదువుతోపాటు మంచి సంస్కారం, క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసాన్ని అలవర్చుకొని తల్లిదండ్రు లకు, ఉపాధ్యాయులకు, దేశానికి గర్వకారణంగా ఎదగాలని ఆకాంక్షించారు.ఒక చిన్నారి వేసిన చిత్రం వెనుక ఓ విశాలమైన ఊహ ఉంటుందని, ఒక చిన్నారి కన్న కల వెనుక రేపటి విజయానికి బీజం ఉంటుందని ఈ వేడుక చాటిచెప్పింది. విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికితీసి, వారి భవిష్యత్తుకు బంగారు బాటలు వేయడమే విద్యాసంస్థల ప్రధాన లక్ష్యమని కార్యక్రమం ద్వారా సందేశమిచ్చారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్వేత, వీరస్వామి, రచన, లీలారాణి, శిరీష, గాయత్రి, శ్రావణి, మమత పాల్గొన్నారు.



చిన్నారికి ఆశీస్సులు అందించిన బీఆర్ఎస్ నాయకులు

తొలి అక్షరం/నెక్కొండ, నవంబర్ 14:నెక్కొండ మండలం సాయిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు మెడిద ప్రశాంత్ ఆకాంక్ష దంపతుల కుమార్తె మొదటి పుట్టినరోజు వేడుకకు బీఆర్ఎస్ నాయకులు హాజరై చిన్నారిని ఆశీర్వదించారు. మండల అధ్యక్షుడు సంగని సూరన్న, సీనియర్ నాయకుడు కొమ్ము రమేష్ యాదవ్, ప్రధాన కార్యదర్శి తాటిపల్లి శివకుమార్, మాజీ ఎంపీపీ జాటోత్ రమేష్ నాయక్, మాజీ వైస్ ఎంపీపీ ధోనికేనా సారంగపాణి తదితర నాయకులు పాల్గొన్నారు.

ఈగ ఉమాదేవికి కాంగ్రెస్ నాయకుల నివాళి



తొలి అక్షరం/నెక్కొండ, నవంబర్ 14:నెక్కొండ పట్టణానికి చెందిన 10 టీవీ రిపోర్టర్ కుసుమ శ్రీనివాస్ అత్త ఈగ ఉమాదేవి దశదిన కార్యక్రమానికి టీపీసీసీ సభ్యుడు సొంటిరెడ్డి రంజిత్‌రెడ్డి హాజరయ్యారు. ఉమాదేవి చిత్రపటానికి పూలు వేసి నివాళులర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి బక్కి అశోక్, సొసైటీ చైర్మన్ చల్లా శ్రీపాల్‌రెడ్డి, జిల్లా కార్యదర్శి కుసుమ చెన్నకేశవులు, బండి శివకుమార్, రావుల మహిపాల్‌రెడ్డి, రావుల తిరుపతిరెడ్డి, బాల్నే ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

దాసరి శకుంతలకు ఎమ్మెల్యే దొంతి నివాళి



తొలి అక్షరం/నెక్కొండ, నవంబర్ 14:నెక్కొండ పట్టణానికి చెందిన ఈనాడు విలేకరి దాసరి శ్రీనివాస్, నాగరాజు శ్యామ్‌ల తల్లి దాసరి శకుంతల మృతి చెందగా, నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి వారి నివాసానికి వెళ్లి చిత్రపటానికి పూల మాల వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు.టీపీసీసీ సభ్యుడు సొంటిరెడ్డి రంజిత్‌రెడ్డి, సర్పంచ్ పెండ్యాల హరిప్రసాద్, బక్కి అశోక్, లావుడ్యా తిరుమల్, చల్లా శ్రీపాల్‌రెడ్డి, కుసుమ చెన్నకేశవులు, ఇదునూరి సాయికృష్ణ, బండి శివకుమార్ తదితర కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

చిన్నారులను ఆశీర్వదించిన పాఠశాల కరస్పాండెంట్ మమత



తొలి అక్షరం/నెక్కొండ, నవంబర్ 14:
వరంగల్ జిల్లా నెక్కొండ మండలం రెడ్లవాడ గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు రావుల రాజుశిరీష దంపతుల కుమార్తెలు వర్షిణి, దీపాన్వితల సారె వేడుకకు సెయింట్ థెరిస్సా హైస్కూల్ ప్రిన్సిపాల్, కరస్పాండెంట్ చల్లా మమత యాకూబ్‌రెడ్డి హాజరై చిన్నారులను ఆశీర్వదించారు. తమ పాఠశాలలో పదో తరగతి చదువుతున్న విద్యార్థినులకు శుభాకాంక్షలు తెలిపారు.కార్యక్రమంలో ఉపాధ్యాయులు మాలోత్ దేవేందర్, ఊడుగుల శ్రీకాంత్, ముత్తినేని రమేష్, స్వప్న, పదో తరగతి విద్యార్థులు, చిన్నారుల స్నేహితులు పాల్గొన్నారు.



చిన్నారులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే దొంతి



తొలి అక్షరం/నెక్కొండ, నవంబర్ 14: వరంగల్ జిల్లా నెక్కొండ మండలం రెడ్లవాడ గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు రావుల రాజుశిరీష దంపతుల కుమార్తెలు వర్షిణి, దీపాన్వితల సారె వేడుకకు నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి హాజరై చిన్నారులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ సభ్యుడు సొంటిరెడ్డి రంజిత్‌రెడ్డి, సర్పంచ్ పెండ్యాల హరిప్రసాద్, బక్కి అశోక్, లావుడ్యా తిరుమల్, చల్లా శ్రీపాల్‌రెడ్డి, ఇదునూరి సాయికృష్ణ, బండి శివకుమార్ తదితర ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

ఘనంగా బాలల దినోత్సవం









తొలి అక్షరం/నెక్కొండ, నవంబర్ 14: వరంగల్ జిల్లా నెక్కొండ మండలం చంద్రుగొండలోని క్రాంతి హైస్కూల్‌లో పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ జయంతి, బాలల దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ప్రధానోపాధ్యాయుడు శ్రీరాముల నాగేశ్వర్ మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు క్రీడలు, నాయకత్వం, సాంస్కృతిక రంగాల్లోనూ రాణించాలని సూచించారు. అనంతరం విద్యార్థులకు నృత్యాలు, సాంస్కృతిక కార్యక్రమాలు, ఉపన్యాస పోటీలు నిర్వహించి ప్రతిభ కనబరిచిన వారికి బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

నెక్కొండలో ఘనంగా బాలల ప్రత్యేక గ్రామసభ





తొలి అక్షరం/నెక్కొండ, నవంబర్ 14:నెక్కొండ మేజర్ గ్రామపంచాయతీలో పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ జయంతి సందర్భంగా ప్రత్యేక బాలల గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ పెండ్యాల హరిప్రసాద్ నెహ్రూ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాలలపై నెహ్రూకు ఉన్న అభిమానంతో ఆయన జయంతిని బాలల దినోత్సవంగా జరుపుకుంటున్నామని తెలిపారు. దేశ తొలి ప్రధానిగా నెహ్రూ విద్య, వ్యవసాయం, పరిశ్రమలు, విద్యుత్, సాగునీటి రంగాల అభివృద్ధికి కృషి చేశారని పేర్కొన్నారు.కార్యక్రమంలో ఉపసర్పంచ్ సింగం శ్రావణి ప్రశాంత్, గ్రామ కార్యదర్శి దయ్యాల సదానందం, వార్డు సభ్యులు, పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు, అంగన్‌వాడీ, ఆశా కార్యకర్తలు, గ్రామపంచాయతీ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

పిల్లలే దేశ భవిష్యత్తుకు పునాదులు: సర్పంచ్ ప్రశాంత్

- శ్రీరామగిరిలో బాలల గ్రామసభ నిర్వహణ



తొలి అక్షరం/నెల్లికుదురు, నవంబర్ 14:నెల్లికుదురు మండలం శ్రీరామగిరి గ్రామంలో జాతీయ బాలల దినోత్సవం సందర్భంగా సర్పంచ్ మాదరి ప్రశాంత్ అధ్యక్షతన బాలల గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.గ్రామసభలో పిల్లల హక్కులు, విద్య, ఆరోగ్యం, పోషకాహారం, పరిశుభ్రత, భద్రత తదితర అంశాలపై చర్చించారు. పిల్లలకు నాణ్యమైన విద్య, మెరుగైన ఆరోగ్యం, సురక్షిత వాతావరణం కల్పించేందుకు గ్రామపంచాయతీ కృషి చేస్తుందని సర్పంచ్ తెలిపారు. అనంతరం చిన్నారులకు స్వీట్లు పంపిణీ చేశారు.కార్యక్రమంలో ఉపసర్పంచ్ రామగిరి సుమన్, పంచాయతీ కార్యదర్శి మౌనిక, అంగన్‌వాడీ టీచర్లు, గ్రామ పెద్దలు, విద్యార్థులు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

శ్రీనివాస్ నగర్ 17వ డివిజన్లో పండిత్ జవహర్లాల్ నెహ్రూ జయంతి వేడుకలు



తొలి అక్షరం/ఖమ్మం జిల్లా ప్రతినిధి నవంబర్ 14: భారతదేశ మొట్టమొదటి ప్రధానమంత్రి పండిత్ జవహర్లాల్ నెహ్రూ ముద్దుగా చాచా నెహ్రూఅని పిలువబడే మహానీయుని జయంతి వేడుకలు ఖమ్మం శ్రీనివాస్ నగర్ 17 డివిజన్ గవర్నమెంట్ స్కూల్లో ప్రదేశ్ కాంగ్రెస్ సేవాదళ్ అధ్యక్షులు మిద్దెల జితేందర్ ఆదేశాల మేరకు ఖమ్మం జిల్లా సేవాదళ్ అధ్యక్షులు సయ్యద్ గౌస్ నగర సేవాదళ్ అధ్యక్షులు ఎండి జానీ ఆధ్వర్యంలో భారీ ఎత్తున క్విజ్ కాంపిటేషన్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డివిజన్ మాజీ కార్పొరేటర్ ధనాల రాధా కొండయ్య ,కాంగ్రెస్ పార్టీ నగర అధ్యక్షులు నాగాండ్ల దీపక్ చౌదరి పాల్గొని కేక్ కట్ చేసి జయంతి వేడుకలు ఘనంగా జరుపుకున్నారు అనంతరం పిల్లలకు పెన్నులు పుస్తకాలు పంపిణీ చేశారు పిల్లలకు స్వీటు తినిపించారు ఈ కార్యక్రమంలో సేవాదళ్ జిల్లా జనరల్ సెక్రెటరీ బడే డివిజన్ డివిజన్ అధ్యక్షులు ధనాల రమణ యూత్ కాంగ్రెస్ నాయకులు గంగాధర్ షాది ఖానా డైరెక్టర్ జహీర్ ఉపేందర్ వంశి మరియు డివిజన్ ముఖ్య నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

చిట్యాల గురుకుల పాఠశాల ఏమైంది?

● తెలంగాణ పబ్లిక్ స్కూల్‌గా మార్పుపై స్పష్టత ఇవ్వాలి: మాజీ ఎంపీపీ ఈదురు రాజేశ్వరి



పెద్దవంగర, నవంబర్ 14 (తొలి అక్షరం): పెద్దవంగర మండలం చిట్యాల గ్రామానికి గతంలో మంజూరైన మహాత్మా జ్యోతిబా పూలే గురుకుల పాఠశాలను తెలంగాణ పబ్లిక్ స్కూల్‌గా మార్చడంపై విద్యాశాఖ అధికారులు స్పష్టత ఇవ్వాలని మాజీ ఎంపీపీ ఈదురు రాజేశ్వరి కోరారు.నాటి ముఖ్యమంత్రి కేసీఆర్ ఆశయంతో, అప్పటి మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు సహకారంతో మంజూరైన గురుకుల పాఠశాలను ప్రస్తుతం తొర్రూరులోని వాగ్దేవి కళాశాల అద్దె భవనంలో నిర్వహిస్తున్నారని తెలిపారు. గురుకుల పాఠశాల మంజూరుతో గ్రామీణ పేద విద్యార్థులకు నాణ్యమైన విద్య అందుతుందని ప్రజలు ఆశించారని పేర్కొన్నారు.పాఠశాల మార్పునకు గల కారణాలు, ప్రవేశాల విధానం, విద్యార్థులకు కల్పించే వసతులపై అధికారులు వివరించాలని కోరారు. ఉపాధ్యాయులు, తరగతి గదులు, ప్రయోగశాలలు, ఇతర మౌలిక సదుపాయాలు కల్పించి విద్యార్థుల భవిష్యత్తుకు భరోసా ఇవ్వాలని అన్నారు. ప్రభుత్వాలు మారినా విద్యార్థుల భవిష్యత్తు మారకూడదని ఆమె పేర్కొన్నారు. విలేకరుల సమావేశంలో ఈదురు రాజేశ్వరి మాట్లాడారు.

కాసం భద్రమ్మకు ఎమ్మెల్యే దొంతి నివాళి





తొలి అక్షరం/నెక్కొండ, నవంబర్ 14:వరంగల్ జిల్లా నెక్కొండ మండలం రెడ్లవాడ గ్రామానికి చెందిన కాసం భద్రమ్మ దశదిన కార్యక్రమానికి నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి హాజరయ్యారు. భద్రమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించారు.కార్యక్రమంలో టీపీసీసీ సభ్యుడు సొంటిరెడ్డి రంజిత్‌రెడ్డి, నెక్కొండ సర్పంచ్ పెండ్యాల హరిప్రసాద్, కాంగ్రెస్ నాయకులు, ప్రజాప్రతినిధులు, వివిధ గ్రామాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

బాలల భద్రతకు అందరూ బాధ్యత వహించాలి: సర్పంచ్ రేణుక



తొలి అక్షరం/మహబూబాబాద్ బ్యూరో, నవంబర్ 14: బాలల పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని జంగిలిగొండ సర్పంచ్ గుండెల రేణుక అన్నారు. జాతీయ బాలల దినోత్సవం సందర్భంగా గ్రామంలో నిర్వహించిన ప్రత్యేక గ్రామసభలో ఆమె మాట్లాడుతూ, గత ఏడాది కాలంగా గ్రామంలో బాల్యవివాహాలు జరగకపోవడంతో జంగిలిగొండను బాల్యవివాహ రహిత గ్రామంగా ప్రకటించినట్లు తెలిపారు. గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల మౌలిక వసతుల మెరుగుదల, అదనపు తరగతి గదులు, ఎస్సీ కాలనీలో అంగన్‌వాడీ కేంద్రానికి నూతన భవన నిర్మాణంపై గ్రామసభలో తీర్మానాలు చేశారు. విద్య, ఆరోగ్యం, బాలల భద్రతకు ప్రాధాన్యమిస్తామని ఉపసర్పంచ్ కొయ్యల అనిల్ తెలిపారు.అనంతరం విద్యార్థులు ఆటపాటలు, నృత్యాలు, సాంస్కృతిక ప్రదర్శనలతో అలరించారు. సర్పంచ్ రేణుక విద్యార్థులకు ఆట వస్తువులు అందజేశారు. కార్యక్రమంలో వార్డు సభ్యులు, పంచాయతీ కార్యదర్శి, అంగన్‌వాడీ, ఆశా కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.



అప్పారావుపేటలో బాలల హక్కులపై అవగాహన

● విద్య, ఆరోగ్యం, భద్రతపై ప్రత్యేక చర్చ





తొలి అక్షరం/నెక్కొండ, నవంబర్ 14:వరంగల్ జిల్లా నెక్కొండ మండలం అప్పారావుపేట గ్రామపంచాయతీలో నెహ్రూ జయంతి సందర్భంగా సర్పంచ్ ఊడుగుల అశోక్ గౌడ్ అధ్యక్షతన బాలల గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా బాలల హక్కులు, విద్య, ఆరోగ్యం, పోషకాహారం, భద్రత, పాఠశాలల్లో మౌలిక వసతులపై చర్చించారు.సర్పంచ్ అశోక్ గౌడ్ మాట్లాడుతూ బాలల సమగ్ర అభివృద్ధికి గ్రామస్థాయి నుంచే ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. ప్రధానోపాధ్యాయుడు శ్రవణ్ కుమార్ విద్యార్థులు క్రమశిక్షణ, పట్టుదలతో ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలని సూచించారు. బాల కార్మిక వ్యవస్థ, బాల్యవివాహాల నివారణకు సమష్టిగా కృషి చేయాలని ఉపసర్పంచ్ మాలి బిక్షపతి, పంచాయతీ కార్యదర్శి భానుప్రకాష్ పేర్కొన్నారు.కార్యక్రమంలో ఉపాధ్యాయులు యాకయ్య, రమేష్, గ్రామపంచాయతీ వార్డు సభ్యులు, విద్యార్థులు, మాజీ ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

ఉస్మానియా యూనివర్సిటీలో గుట్టయ్య గౌడ్ జన్మదిన వేడుకలు



తొలి అక్షరం/నెల్లికుదురు, నవంబర్ 14:నెల్లికుదురు మండలం నైనాల గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ, కాంగ్రెస్ నాయకుడు పెరుమాండ్ల గుట్టయ్య గౌడ్ జన్మదిన వేడుకలను ఉస్మానియా యూనివర్సిటీలో ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా బహుజన యుద్ధనౌక మారోజు వీరన్న కుమార్తె దిశ హాజరయ్యారు.మహబూబాబాద్ మాజీ సర్పంచ్ భూక్య నెహ్రూ నాయక్, ట్రైబల్ జేఏసీ నాయకులు రవీందర్, రాథోడ్, సురేష్ నాయక్, భాస్కర్ నాయక్, నరేష్ నాయక్, లక్ష్మణ్ ముదిరాజ్ తదితరులు పాల్గొని గుట్టయ్య గౌడ్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ప్రజాసేవలో మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు.

చిట్యాల న్యూ లిటిల్ ఫ్లవర్ హైస్కూల్‌లో ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు



తొలి అక్షరం/రామన్నపేట నవంబర్ 14: నల్గొండ జిల్లా చిట్యాల పట్టణంలోని న్యూ లిటిల్ ఫ్లవర్ హైస్కూల్ ఆవరణలో శనివారం బాలల దినోత్సవ వేడుకలను అత్యంత ఘనంగా, ఉత్సాహభరిత వాతావరణంలో నిర్వహించారు.ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ కె.వి. ప్రకాష్ మాట్లాడుతూ, దేశ తొలి ప్రధాని పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ జయంతిని పురస్కరించుకుని బాలల దినోత్సవాన్ని జరుపుకోవడం ఎంతో సంతోషకరమని అన్నారు. నేటి బాలలే రేపటి దేశ భావి భారత పౌరులని, విద్యార్థులు చిన్ననాటి నుంచే క్రమశిక్షణ, నైతిక విలువలతో కూడిన విద్యను అభ్యసించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. చదువుతో పాటు క్రీడలు, సాంస్కృతిక రంగాలలో కూడా విద్యార్థులు రాణించేలా తమ పాఠశాల ఎల్లప్పుడూ ప్రోత్సాహం అందిస్తుందని ఆయన తెలిపారు.ఈ వేడుకల్లో భాగంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు, వేషధారణలు అందరినీ ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు మరియు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

బాలల సమస్యల పరిష్కారానికి ప్రత్యేక కార్యాచరణ

- సర్పంచ్ బొడ్డుపల్లి వెంకటేశం



తొలి అక్షరం/రామన్నపేట, నవంబర్ 14:రామన్నపేట మండలం మునిపంపుల గ్రామపంచాయతీలో సర్పంచ్ బొడ్డుపల్లి వెంకటేశం అధ్యక్షతన బాలల ప్రత్యేక గ్రామసభ నిర్వహించారు. బాలల హక్కులు, విద్య, వైద్యం, ఆరోగ్యం, పోషకాహారం తదితర అంశాలపై చర్చించి, సమస్యల పరిష్కారానికి ప్రత్యేక కార్యాచరణ రూపొందించారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ప్రతి బాలబాలికకు కనీస అవసరాలు కల్పించి, సమగ్ర అభివృద్ధికి కృషి చేస్తామని తెలిపారు. పాఠశాలల్లో విద్యార్థుల హాజరు పెంచి, మధ్యలో చదువు మానేసే వారి సంఖ్య తగ్గించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు.కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు దొడ్డి స్వామి, ధర్మేందర్, పంచాయతీ కార్యదర్శి రచ్చ వేణు, పాలకవర్గ సభ్యులు, అంగన్‌వాడీ, ఆశా కార్యకర్తలు, విద్యార్థులు పాల్గొన్నారు.

డిసెంబర్ నిలోగా ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేయాలి

● వెలుగుమట్ల కాలనీని ఆదర్శంగా తీర్చిదిద్దాలి: మంత్రి తుమ్మల



తొలి అక్షరం/ఖమ్మం, జిల్లా ప్రతినిధి, నవంబర్ 14: ఖమ్మం నగరంలోని 15వ డివిజన్ వెలుగుమట్లలో నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పనులను మంత్రి తుమ్మల నాగేశ్వరరావు శనివారం పరిశీలించారు. డిసెంబర్ 9న ముఖ్యమంత్రి చేతుల మీదుగా కాలనీ ప్రారంభోత్సవం జరగనున్న నేపథ్యంలో అప్పటిలోగా ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.అంతర్గత రహదారులు, డ్రైనేజీ, బస్తీ దవాఖాన, అంగన్‌వాడీ కేంద్రం, పాఠశాల, ప్రహరీ గోడ పనులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలన్నారు. లబ్ధిదారులకు బిల్లుల చెల్లింపులో జాప్యం చేయకూడదని స్పష్టం చేశారు. నాణ్యతతో అన్ని వసతులు కల్పించి వెలుగుమట్ల కాలనీని ఆదర్శ కాలనీగా తీర్చిదిద్దాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ హన్మంతరావు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మహ్మద్ ఖాదర్ బాబా, హౌసింగ్ పీడీ భూక్యా శ్రీనివాస్, అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

బాల కార్మిక, బాల్య వివాహాల నిర్మూలనే లక్ష్యం: సర్పంచ్ సోనియా

- విద్యార్థులకు భోజన ప్లేట్లు, చాక్లెట్ల పంపిణీ



తొలి అక్షరం/కొడకండ్ల, నవంబర్ 14:కొడకండ్ల మండలం మైదం చెరువు తండా గ్రామపంచాయతీలో సర్పంచ్ సోనియా నరేష్ నాయక్ అధ్యక్షతన శనివారం బాలల దినోత్సవం, గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులకు మధ్యాహ్న భోజన ప్లేట్లు, చాక్లెట్లు పంపిణీ చేశారు.సర్పంచ్ మాట్లాడుతూ గ్రామంలో బాల కార్మిక వ్యవస్థ, బాల్య వివాహాలకు తావులేకుండా నిరంతరం పర్యవేక్షిస్తామని తెలిపారు. పిల్లల భవిష్యత్తును కాపాడటం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు.కార్యక్రమంలో ఉపసర్పంచ్ కాల్ రామ్, పంచాయతీ కార్యదర్శి గిరి గౌడ్, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, నాయకులు పాల్గొన్నారు.

నాగార్జున పాఠశాలలో ఘనంగా బాలల దినోత్సవం



తొలి అక్షరం/రామన్నపేట, నవంబర్ 14:రామన్నపేటలోని నాగార్జున పాఠశాలలో శనివారం బాలల దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ డాక్టర్ నాగరాజు నకిరేకంటి నెహ్రూ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. విద్యార్థులు చదువుతోపాటు అన్ని రంగాల్లో రాణించాలని ఆకాంక్షించారు.బాల కార్మిక వ్యవస్థ, చెట్ల పెంపకం, నీటి పొదుపు, దీపావళి, ఆన్‌లైన్ ఆటల వల్ల కలిగే నష్టాలపై నిర్వహించిన వ్యాసరచన పోటీల విజేతలకు బహుమతులు అందజేశారు. విద్యార్థుల నృత్యాలు, నాటికలు ఆకట్టుకున్నాయి.కార్యక్రమంలో ప్రిన్సిపాల్ రేఖ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

చాచా నెహ్రూ ఆశయాలతో ఉన్నతంగా ఎదగాలి

- నీర్నంలలో ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు

తొలి అక్షరం/రామన్నపేట, నవంబర్ 14:రామన్నపేట మండలం నీర్నంల ఎంపీయూపీఎస్‌లో బాలల దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న సర్పంచ్ కందిమల్ల గోపాల్‌రెడ్డి మాట్లాడుతూ నవంబర్ 14న నెహ్రూ జయంతిని పురస్కరించుకుని బాలల దినోత్సవం జరుపుకుంటామని తెలిపారు. పిల్లలంటే ఎంతో ప్రేమ చూపిన నెహ్రూను చాచా నెహ్రూగా పిలిచేవారని గుర్తుచేశారు.నెహ్రూ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని విద్యార్థులు బాగా చదివి ఉన్నత స్థానాలకు ఎదగాలని సూచించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి మిరియాల లక్ష్మి, ప్రధానోపాధ్యాయుడు రవి, ఉపాధ్యాయులు, అంగన్‌వాడీ టీచర్లు, వార్డు సభ్యులు, తల్లిదండ్రులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.



రామన్నపేటలో నెహ్రూ జయంతి వేడుకలు





తొలి అక్షరం/రామన్నపేట, నవంబర్ 14:రామన్నపేట పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు మహమ్మద్ జమీరోద్దిన్ ఆధ్వర్యంలో భారత తొలి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. పాత బస్టాండ్ వద్ద నెహ్రూ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం జీపీఎస్ పాఠశాల విద్యార్థులకు పుస్తకాలు, పెన్నులు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ స్వాతంత్ర్య పోరాటంలో నెహ్రూ కీలక పాత్ర పోషించారని, ఆధునిక భారత నిర్మాణానికి పునాదులు వేశారని కొనియాడారు. విద్య, ప్రజాస్వామ్య విలువలు, శాస్త్రీయ దృక్పథానికి ఆయన ప్రాధాన్యత ఇచ్చారని తెలిపారు.కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి కొత్తపల్లి అబ్రహం కుమార్, ఉపసర్పంచ్ మోడీ రమేష్, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మృతురాలి కుటుంబానికి దైద రవీందర్ ఆర్థిక సాయం



తొలి అక్షరం/రామన్నపేట, నవంబర్ 14:చిట్యాల మండలం తాళ్ల వెల్లంల గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ కార్యకర్త జోగు లింగస్వామి తల్లి జోగు దుర్గమ్మ ఇటీవల మృతి చెందారు. విషయం తెలుసుకున్న తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి దైద రవీందర్ బాధిత కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ జోగు సురేష్, ఉపసర్పంచ్ పాముునుగుల్ల సునీత, బుచ్చి రాములు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

విద్యార్థులకు పండ్లు, చాక్లెట్ల పంపిణీ



తొలి అక్షరం/రామన్నపేట, నవంబర్ 14:కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు మందడి ఉదయరెడ్డి జన్మదినం సందర్భంగా నిదానపల్లి గ్రామంలోని పాఠశాల విద్యార్థులకు అరటిపండ్లు, చాక్లెట్లు పంపిణీ చేశారు. ఉపసర్పంచ్ కొండ పద్మ మల్లయ్య, వార్డు సభ్యులు వరకల వినయ్, వంగల పూజిత శివకుమార్, రేకుల మల్లేశం, కడ ఐలయ్య, గ్రామ యువత పాల్గొన్నారు.

ఘనంగా నెహ్రూ జయంతి వేడుకలు



తొలి అక్షరం/హన్మకొండ ప్రతినిధి:
హనుమకొండ డీసీసీ కార్యాలయంలో హనుమకొండ, వరంగల్ జిల్లా కాంగ్రెస్ కమిటీల ఆధ్వర్యంలో పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ 137వ జయంతి వేడుకలు నిర్వహించారు. వరంగల్ డీసీసీ అధ్యక్షుడు ఎండీ అయ్యూబ్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో నాయకులు నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. దేశాభివృద్ధికి, ప్రజాస్వామ్య పరిరక్షణకు ఆయన చేసిన సేవలను స్మరించుకున్నారు. పలువురు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మేడి లింగయ్యకు మందకృష్ణ మాదిగ నివాళులు



తొలి అక్షరం/రామన్నపేట, నవంబర్ 14:తెలంగాణ ఎలక్ట్రిసిటీ ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల సంక్షేమ సంఘం రాష్ట్ర సెక్రటరీ జనరల్ మేడి రమేష్ తండ్రి మేడి లింగయ్య మృతికి ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ సంతాపం తెలిపారు. శనివారం హైదరాబాద్‌లోని వారి నివాసానికి వెళ్లి లింగయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.అనంతరం ప్రియదర్శిని రమేష్ కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. మేడి లింగయ్య గొప్ప సామాజికవేత్త, మానవతావాది అని పేర్కొంటూ, ఆయన ఆశయాలను కొనసాగించాలని కుటుంబ సభ్యులకు సూచించారు.

శ్రీ జ్ఞానోదయ పబ్లిక్ స్కూల్ యందు ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు





తొలి అక్షరం/ఖమ్మం జిల్లా ప్రతినిధి నవంబర్ 14: ఖమ్మం శ్రీనివాస్ నగర్‌శ్రీ జ్ఞానోదయ స్కూల్లోలో చిల్డ్రన్ డే దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పాఠశాల ఆవరణలో విద్యార్థుల కోసం సెల్ఫ్ గవర్నమెంట్ డే మరియు వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు, ఆటలు మరియు వినోద కార్యక్రమాలను నిర్వహించారు. విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ , ప్రిన్సిపాల్ ఉపేందర్ సార్ మాట్లాడుతూ, భారతదేశ తొలి ప్రధాని పండిట్ జవహర్లాల్ నెహ్రూ పిల్లలంటే ఎంతో ఇష్టమని, ఆయన జయంతిని బాలల దినోత్సవంగా జరుపుకుంటున్నామని తెలిపారు. విద్యార్థులు క్రమశిక్షణ,పట్టుదలతో చదువుతూ , నెహ్రూ నీ ఆదర్శంగా తీసుకొనిఉన్నత లక్ష్యాలను సాధించాలని ఆకాంక్షించారు. పిల్లల సర్వతోముఖ అభివృద్ధికి పాఠశాల యాజమాన్యం నిరంతరం కృషి చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు , ఉపాధ్యాయులుగా మరియు వివిధ హోదాల్లో అనగా కలెక్టర్, డీఈవో ,ఎంఈఓ ,ప్రిన్సిపాల్, వైస్ ప్రిన్సిపాల్ వివిధ అధికారులుగా నటించడం జరిగింది ఈ విధంగా బాలల దినోత్సవం చాలా ఆనందంగా ఆటపాటలతో గడపడం జరిగింది. ఈ కార్యక్రమంలో టీచర్స్ పేరెంట్స్ తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

100 మంది బాలికలకు చేనేత వస్త్రాల పంపిణీ





తొలి అక్షరం/రామన్నపేట, నవంబర్ 14: వెల్లంకిలోని పీఎం శ్రీ జెడ్పీహెచ్ఎస్‌లో బాలల దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న తూడి మురళీధర్ పాఠశాలలోని 100 మంది బాలికలకు రూ.95 వేల విలువైన చేనేత వస్త్రాలతో కుట్టించిన దుస్తుల జతలను పంపిణీ చేశారు.ఆయన మాట్లాడుతూ విద్యార్థులు బాగా చదువుకొని ఉన్నత స్థానాలకు ఎదగాలని సూచించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు టి. సురేందర్‌రెడ్డి మాట్లాడుతూ అందించిన ప్రోత్సాహకాలను సద్వినియోగం చేసుకోవాలని విద్యార్థులకు తెలిపారు.కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నరసింహపురం బంజరలో కొత్త భవనాలకు శంకుస్థాపన

- రూ.30 లక్షల నిధులు.. రెండు గుంటల స్థలం విరాళం



తొలి అక్షరం/నర్సింహులపేట, నవంబర్ 14: మహబూబాబాద్ జిల్లా నర్సింహులపేట మండలం నరసింహపురం బంజరలో నూతన గ్రామపంచాయతీ, మహిళా సమాఖ్య భవన నిర్మాణ పనులకు సర్పంచ్ గుగులోతు బాబురావు శనివారం శంకుస్థాపన చేశారు. వీబీజీ రామ్ నిధుల నుంచి రూ.30 లక్షలతో ఈ భవనాలను నిర్మించనున్నారు. గ్రామపంచాయతీ భవనం కోసం రావణబోయిన సైదులు కుమారులు వెంకన్న, జగదీష్ రెండు గుంటల స్థలాన్ని విరాళంగా అందజేశారు.భవనాల నిర్మాణంతో గ్రామస్థులకు పాలనా సేవలు, మహిళా సంఘాలకు కార్యకలాపాల నిర్వహణ సులభతరం అవుతాయని బాబురావు తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, ప్రజాప్రతినిధులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

దేశానికే ఆదర్శం తెలంగాణ గ్రేహౌండ్స్

- అంతర్గత, దేశ భద్రతలో కీలక పాత్ర: డీజీపీ సి.వి. ఆనంద్

- రాజేంద్రనగర్‌లో ఎస్‌పీఎస్ ఊడా షూట్ హౌస్ ప్రారంభం







తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి.సైదులు),నవంబర్14: దేశ పోలీసు వ్యవస్థకే తెలంగాణ గ్రేహౌండ్స్ ఆదర్శంగా నిలుస్తోందని రాష్ట్ర డీజీపీ సి.వి. ఆనంద్ కొనియాడారు. నక్సలిజం, ఉగ్రవాదం, హైజాకింగ్ వంటి పెను ముప్పులను ఎదుర్కోవడంలో రాష్ట్ర అంతర్గత భద్రతతో పాటు దేశ భద్రతలోనూ గ్రేహౌండ్స్, ఆక్టోపస్ దళాలు కీలక పాత్ర పోషిస్తున్నాయని ఆయన పేర్కొన్నారు. మన దళాల స్ఫూర్తితోనే దేశంలోని పలు ఇతర రాష్ట్రాల్లోనూ గ్రేహౌండ్స్ తరహా ప్రత్యేక దళాలను ఏర్పాటు చేశారని తెలిపారు. శనివారం రాజేంద్రనగర్‌లోని గ్రేహౌండ్స్ ప్రాంగణంలో నూతనంగా నిర్మించిన షూటింగ్ హౌస్‌ను డీజీపీ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. 1980వ దశకం నుంచే నక్సల్స్ కార్యకలాపాలను ఉక్కుపాదంతో అణచివేయడంలో గ్రేహౌండ్స్ విశేష సేవలందించిందని గుర్తుచేశారు. ఇటీవల అక్టోబరు 31న గుజరాత్‌లోని కెవాడియాలో నిర్వహించిన జాతీయ ఏక్తా దివస్ కార్యక్రమంలో తెలంగాణ గ్రేహౌండ్స్ ప్రదర్శించిన కవాతు అందరి మన్ననలు పొందిందని అభినందించారు. **యాక్షన్‌కు రెడీ అనే స్ఫూర్తితో:** గ్రేహౌండ్స్ సిబ్బంది మెరుగైన శిక్షణ, క్రమశిక్షణ, అంకితభావంతో విధులు నిర్వర్తించాలని డీజీపీ సూచించారు.దళంలో సిబ్బంది సంఖ్య కనీసం 700 మందికి తగ్గకుండా ఉంటుందని స్పష్టం చేశారు. కర్రెగుట్టలు వంటి క్లిష్టమైన ప్రాంతాలతో పాటు అటవీ ప్రాంతాల్లో జంగిల్ ప్రాక్టీస్, వార్‌ఫేర్ శిక్షణను నిరంతరం కొనసాగించాలన్నారు.ఎలాంటి అత్యవసర పరిస్థితులనైనా ఎదుర్కొనేందుకు ఎనీ టైమ్..ఎనీ సిచ్యుయేషన్..యాక్షన్‌కు రెడీ అనే స్ఫూర్తితో సదా సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. 2027 ఫిబ్రవరి 2 నుంచి రాజస్థాన్‌లోని జోధ్‌పూర్‌లో జరగనున్న ఆల్ ఇండియా పోలీస్ కమాండో పోటీల్లో తెలంగాణ గ్రేహౌండ్స్ బృందం ప్రథమ స్థానం సాధించి రాష్ట్ర కీర్తిని జాతీయ స్థాయిలో ఇనుమడింపజేయాలని ఆకాంక్షించారు.అనంతరం శిక్షణ, షూటింగ్‌లో ప్రతిభ కనబరిచిన సిబ్బందిని అభినందించారు. **అమరుల స్మృతికి ఎస్‌పీఎస్ ఊడా షూట్ హౌస్:** విధి నిర్వహణలో ప్రాణాలర్పించిన అమరవీరులు సందీప్, పవన్, శ్రీధర్‌ల త్యాగాలకు గుర్తుగా ఈ నూతన కేంద్రానికి ఎస్‌పీఎస్ ఊడా షూట్ హౌస్ అని నామకరణం చేశారు. కమాండోల విధి నిర్వహణలో కీలకమైన నాలుగు సూత్రాల ఆధారంగా ఊడా భావనను రూపొందించారు. పరిశీలన: పరిసరాలను నిశితంగా గమనించడం. సన్నద్ధత: పరిస్థితులకు అనుగుణంగా సిద్ధం కావడం. నిర్ణయం: వేగంగా సరైన నిర్ణయం తీసుకోవడం. చర్య: తక్షణమే రంగంలోకి దిగి చర్యలు చేపట్టడం. **కఠిన శిక్షణతో సన్నద్ధం: డాక్టర్ అనిల్‌కుమార్:** గ్రేహౌండ్స్, ఆక్టోపస్ విభాగాల అధిపతి (డీజీ ఆపరేషన్స్) డాక్టర్ అనిల్‌కుమార్ మాట్లాడుతూ.. సిబ్బందికి శారీరక దృఢత్వం, బ్రీఫింగ్, ఫైరింగ్ నైపుణ్యాలను పెంపొందించేందుకు అత్యుత్తమ శిక్షణ ఇస్తున్నట్లు వివరించారు. రెండేళ్ల క్రితం జరిగిన ఆల్ ఇండియా పోలీస్ కమాండో పోటీల్లో మన బృందం నాలుగో స్థానం సాధించిందని, ఈసారి ప్రథమ స్థానమే లక్ష్యంగా కృషి చేస్తున్నామని డీజీపీకి తెలిపారు. ఈ కార్యక్రమంలో రాజేంద్రనగర్ డీసీపీ శ్రీనివాస్,ఏఎస్పీ ఫాతిమా, గ్రూప్ కమాండర్లు ఎండీ అష్ఫాక్, వెంకటేశ్వర్లు, స్క్వాడ్రన్ కమాండర్ రాజు,క్యాంపు కమాండెంట్ విద్యాసాగర్, కమ్యూనికేషన్ డీఎస్పీ సలీం, అసిస్టెంట్ కమాండెంట్ ఎండీ షరీఫ్ బెగ్ తదితరులు పాల్గొన్నారు.

ఒకదానికి సై అంటే..

అన్నింటికీ తలూపినట్లు కాదు

- మౌనం ఎప్పటికీ అంగీకారం కానేరదు

- గతాన్ని అడ్డం పెట్టుకుని హద్దులు దాటొద్దు

- ఏ దశలోనైనా నిర్ణయం మార్చుకునే స్వేచ్ఛ,హక్కు ప్రతి ఒక్కరికీ ఉంటాయి

- స్టాండ్ విత్ హర్ సదస్సులో ఏసీబీ, సీఐడీ,మహిళా భద్రతా విభాగం డీజీ చారుసిన్హా





తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి.సైదులు),నవంబర్14: ఒక విషయానికి అంగీకారం తెలిపారంటే,మిగతా అన్ని విషయాలకూ సమ్మతించినట్లు భావించరాదని ఏసీబీ, సీఐడీ, మహిళా భద్రతా విభాగం డీజీ చారుసిన్హా స్పష్టం చేశారు. స్టాండ్ విత్ హర్ ప్రచార కార్యక్రమంలో భాగంగా శనివారం హైదరాబాద్‌లోని డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయంలో 9వ ఎడిషన్ ప్యానెల్ చర్చాగోష్ఠి నిర్వహించారు. రోజువారీ జీవితంలో సమ్మతి,కోరిక,పరస్పర నిర్ణయం అనే అంశంపై జరిగిన ఈ సదస్సులో పరిపాలన, జర్నలిజం,సినీ,విద్యా రంగాలకు చెందిన ప్రముఖులు పాల్గొని సమాజంలోని పాత ఆలోచనా ధోరణులపై గళమెత్తారు. **అడిగి తెలుసుకోవాలే తప్ప.. ఊహించుకోకూడదు:** సదస్సులో డీజీ చారుసిన్హా మాట్లాడుతూ..సమ్మతి అనేది నిత్యజీవితంలో ఎదుటి వారి అభిప్రాయాన్ని అడిగి తెలుసుకునే ప్రక్రియ కావాలే తప్ప, మనమే ఊహించుకునేది కాకూడదని అన్నారు. మౌనంగా ఉండటాన్ని ఎట్టిపరిస్థితుల్లోనూ అంగీకారంగా భావించరాదని, గతానుభవాలు లేదా పరిచయాలను ఆసరాగా చేసుకుని ఎదుటివారి వ్యక్తిగత హద్దులను అతిక్రమించకూడదని హితవు పలికారు. భయం, ఒత్తిడి, అపరాధ భావం లేని వాతావరణంలోనే స్వేచ్ఛాయుత నిర్ణయాలు సాధ్యమవుతాయని పేర్కొన్నారు. **మౌన సంస్కృతి వీడాలి.. చట్టపరమైన హద్దులు గుర్తెరగాలి:** సదస్సుకు సమన్వయకర్తగా వ్యవహరించిన సీనియర్ జర్నలిస్ట్ ఉమా సుధీర్ మాట్లాడుతూ.. సమ్మతి అనేది శాశ్వతమైనది లేదా షరతులు లేనిది కాదన్నారు. ఒకసారి అంగీకరించినంత మాత్రాన ఆ తర్వాత జరిగే అన్నింటికీ సమ్మతించినట్లు భావించకూడదని, ఏ దశలోనైనా తమ నిర్ణయాన్ని మార్చుకునే హక్కు ప్రతి ఒక్కరికీ ఉంటుందని తెలిపారు.రచయిత, సినీ దర్శకుడు రామ్ జగదీష్ మాట్లాడుతూ..సమ్మతికి సంబంధించి సామాజిక, చట్టపరమైన హద్దులను ప్రతి ఒక్కరూ గుర్తించాలని, పోక్సో వంటి బాలల రక్షణ చట్టాల ప్రాధాన్యతను దృష్టిలో ఉంచుకుని బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. మరో దర్శకుడు హసిత్ గోలి మాట్లాడుతూ.. మౌనాన్ని వ్యక్తం చేయడం అవసరమని అన్నారు. **ఎదుటివారి ఇష్టాన్ని గౌరవించడమే నిజమైన బలం:** ది హిందూ జర్నలిస్ట్ అభినయ్ దేశ్‌పాండే మాట్లాడుతూ.. సమాజంలో మాచో మ్యాన్ ఆలోచనా ధోరణి మారాలని, ఎదుటివారి ఇష్టాలను గౌరవించడమే నిజమైన బలమని చెప్పారు.ఎదుటివారు సౌకర్యవంతం తంగా ఉన్నారా లేదా అని అడిగి తెలుసుకోవడాన్ని సహజ అలవాటుగా మార్చుకోవాలన్నారు. హైదరాబాద్ విశ్వవిద్యాలయ పరిశోధక విద్యార్థినులు గాధ, దేబోమిత మాట్లాడుతూ..సామాజిక కట్టుబాట్ల వల్ల మహిళలు కాదు అని చెప్పలేని పరిస్థితులు ఉన్నాయన్నారు. స్త్రీల కాదు అనే మాటలో అవును అనే అర్థం దాగి ఉందనే పాత ఆలోచనా ధోరణి మారాలని, ఎదుటివారి మాటలను ఉన్నది ఉన్నట్లుగా స్వీకరించాలే తప్ప, మన ఊహలను ఆపాదించకూ డదని స్పష్టం చేశారు. లింగ సమానత్వంపై అవగా హన కల్పించేందుకు ఏడాది పొడవునా నిర్వహిస్తున్న స్టాండ్ విత్ హర్ కార్యక్రమంలో భాగంగా ప్రతి నెలా ఒక ప్రత్యేక అంశంపై చర్చాగోష్ఠులు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

క్రమశిక్షణ,అంకితభావంతో ఆడితేనే ఉజ్వల భవిష్యత్తు

- తల్లిదండ్రుల త్యాగాలను వృథా చేయొద్దు

- అవకాశాలను సద్వినియోగం చేసుకోండి

- ఎఫ్ఎల్డీఐ జాతీయ అధ్యక్షుడు పింగళి వెంకటేశ్వరరావు

- శ్రీనివాస్-కృష్ణ మెమోరియల్ క్రికెట్ టోర్నీ ప్రారంభోత్సవంలో పింగళి వెంకటేశ్వరరావు









తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి.సైదులు),నవంబర్14: యువ క్రికెటర్లు అపారమైన క్రమశిక్షణ, అంకితభావం, పట్టుదలతో ఆటపై పూర్తి దృష్టి కేంద్రీకరిస్తే ఉజ్వల భవిష్యత్తు సొంతమవుతుందని ఫెడరేషన్ ఆఫ్ ఎల్పీజీ డిస్ట్రిబ్యూటర్స్ ఆఫ్ ఇండియా (ఎఫ్ఎల్డీఐ) జాతీయ అధ్యక్షుడు పింగళి వెంకటేశ్వరరావు (పీవీరావు) పేర్కొన్నారు. స్థానిక డబ్ల్యూడీసీఏ క్రికెట్ మైదానంలో శ్రీనివాస్ అండ్ కృష్ణ మెమోరియల్ క్రికెట్ టోర్నమెంట్ (2026-27) శనివారం ఘనంగా ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన పీవీరావు టోర్నీని ప్రారంభించి క్రీడాకారులను ఉద్దేశించి ప్రసంగించారు.గతంలో విజ్జీ ట్రోఫీ, కాకతీయ విశ్వవిద్యాలయం, జిల్లా స్థాయి క్రికెట్, బ్యాడ్మింటన్ క్రీడాకారుడిగా రాణించిన పీవీరావు తన పాత అనుభవాలను గుర్తుచేసుకున్నారు.తాము ఆడిన రోజుల్లో తల్లిదండ్రుల నుంచి ఆశించిన స్థాయిలో ప్రోత్సాహం ఉండేది కాదని, నేటి తరహాలో మెరుగైన మైదానాలు, శిక్షణా సదుపాయాలు కూడా అందుబాటులో ఉండేవి కావన్నారు. నేడు పరిస్థితులు గణనీయంగా మారాయని, తల్లిదండ్రులు తమ పిల్లల భవిష్యత్తు కోసం ఎన్నో ఆర్థిక, వ్యక్తిగత ఇబ్బందులను అధిగమిస్తూ అన్ని విధాలా ప్రోత్సహిస్తున్నారని తెలిపారు. తల్లిదండ్రులు చేస్తున్న త్యాగాలను యువ క్రీడాకారులు గుర్తించి, వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా నిరంతరం సాధన చేయాలని హితవు పలికారు. లభించే ప్రతి అవకాశాన్ని ఒక మెట్టుగా మలుచుకుని క్రికెట్‌ను విజయవంతమైన కెరీర్‌గా మలుచుకోవాలని, తద్వారా వరంగల్ జిల్లా కీర్తిని మరింత ఉన్నత స్థాయికి తీసుకెళ్లాలని ఆకాంక్షించారు. క్రీడలు కేవలం గెలుపోటములకే పరిమితం కావని.. అవి ఆత్మవిశ్వాసం, నాయకత్వ లక్షణాలు, స్నేహభావాన్ని పెంపొందిస్తాయని నిర్వాహకులు పేర్కొన్నారు. స్థానిక ప్రతిభను వెలికితీసేందుకు ఇలాంటి టోర్నమెంట్లు ఎంతో దోహదపడతాయన్నారు.

ఈ కార్యక్రమంలో యునైటెడ్ వరంగల్ జిల్లా క్రికెట్ అసోసియే షన్ అధ్యక్షుడు పెద్ది ప్రవీణ్, కార్యదర్శి చాగంటి శ్రీనివాస్, మాజీ కార్యదర్శి ఎం.ఉదయ్ భాను రావు, నిర్వాహక కమిటీ సభ్యులు బండారి ప్రభాకర్, బి.సదానంద్ యాదవ్, కుమ్మరి విజయ్ కుమార్, తాళ్లపల్లి విద్యాసాగర్, మట్టెడ కుమార్, జిల్లా వెంకటేశ్వర్లు, కె.శివరామ్, కె.బెల్లి కిరణ్, స్కోరర్లు, క్రీడాకారులు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

అంబేడ్కర్ చౌరస్తాలో ఘనంగా నెహ్రూ జయంతి వేడుకలు

మహానేతకు ఘనంగా నివాళులర్పించిన ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు



తొలిఅక్షరం, నర్సింహులపేట, నవంబర్ 14: మండల కేంద్రంలోని అంబేడ్కర్ చౌరస్తాలో భారత తొలి ప్రధాని పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బొబ్బ సోమిరెడ్డి, మాజీ మండల అధ్యక్షుడు జీనుకల రమేష్, సర్పంచుల ఫోరం అధ్యక్షుడు బాబురావు, సమన్వయ కమిటీ అధ్యక్షులు దసరు నాయక్ మండల మైనార్టీ అధ్యక్షుడు ఎండీ మహబూబ్ ఖాన్, అలవాల శ్రీను, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ చిర్ర సతీష్, ఉపసర్పంచ్ కాస యాకన్న, దేవస్థాన చైర్మన్ జైపాల్ రెడ్డి,నెలకుర్తి అశోక్ రెడ్డి తో పాటు వివిధ గ్రామాలకు చెందిన పార్టీ అధ్యక్షులు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, ముఖ్య నేతలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

బీసీ ఐక్య చైతన్య సమితి వరంగల్ జిల్లా అధ్యక్షుడిగా కటకం విజయ్‌కుమార్



తొలి అక్షరం/హన్మకొండ ప్రతినిధి: బీసీల హక్కుల సాధన, సామాజిక న్యాయం కోసం ఉద్యమిస్తున్న కటకం విజయ్‌కుమార్‌ను బీసీ ఐక్య చైతన్య సమితి వరంగల్ జిల్లా అధ్యక్షుడిగా నియమించారు. ఈ మేరకు రాష్ట్ర అధ్యక్షుడు ఆకారపు మోహన్ నియామక ఉత్తర్వులను అందజేశారు.ఈ సందర్భంగా ఆకారపు మోహన్ మాట్లాడుతూ బీసీల హక్కుల పరిరక్షణకు ఐక్య పోరాటాలు అవసరమన్నారు. జిల్లాలో సమితిని బలోపేతం చేస్తూ బీసీల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని సూచించారు. వివిధ బీసీ కుల సంఘాలను ఐక్య వేదికపైకి తీసుకొచ్చి, హక్కులు, సంక్షేమం, రాజకీయ ప్రాతినిధ్యం కోసం విజయ్‌కుమార్ కృషి చేయాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో రాష్ట్ర బీసీ నాయకుడు ఏపీ శ్రీను పాల్గొన్నారు. విజయ్‌కుమార్ నియామకంపై పలువురు బీసీ నాయకులు హర్షం వ్యక్తం చేశారు.

మెదడు కణితుల చికిత్సలో ఆధునిక శస్త్రచికిత్సలు

● రోబోటిక్ సర్జరీ, ఇంట్రా ఆపరేటివ్ ఎంఆర్ఐతో మెరుగైన ఫలితాలు: డాక్టర్ కేఎస్ కిరణ్



తొలి అక్షరం/హన్మకొండ ప్రతినిధి: మెదడు కణితుల చికిత్సలో రోబోటిక్ అసిస్టెడ్ సర్జరీ, ఎండోస్కోపిక్ సర్జరీ, ఇంట్రా ఆపరేటివ్ ఎంఆర్ఐ వంటి ఆధునిక వైద్య విధానాలు విప్లవాత్మక మార్పులు తీసుకొస్తున్నాయని సికింద్రాబాద్ యశోద ఆసుపత్రి న్యూరో సర్జన్ డాక్టర్ కేఎస్ కిరణ్ తెలిపారు. హనుమకొండలోని యశోద క్లినిక్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు.రోబోటిక్ సాంకేతికతతో మెదడులోని కణితి స్థానం, లోతు, చుట్టుపక్కల కీలక నరాలను కచ్చితంగా గుర్తించి శస్త్రచికిత్స చేయవచ్చన్నారు. ముక్కు ద్వారా ఎండోస్కోప్ ప్రవేశపెట్టి కణితులను తొలగించే విధానం కూడా అందుబాటులో ఉందన్నారు. శస్త్రచికిత్స జరుగుతున్న సమయంలోనే ఎంఆర్ఐ స్కాన్ నిర్వహించడం ద్వారా కణితి ఎంతవరకు తొలగించారో గుర్తించి, అవసరమైతే మిగిలిన భాగాన్ని కూడా తొలగించవచ్చని వివరించారు.ఈ ఆధునిక విధానాలతో రక్తస్రావం, ఇన్ఫెక్షన్ల ముప్పు, ఆసుపత్రిలో ఉండే సమయం తగ్గే అవకాశం ఉందన్నారు. వరంగల్‌లోనూ ఇప్పటివరకు 15 నుంచి 30 వరకు క్లిష్టమైన బ్రెయిన్ ట్యూమర్ శస్త్రచికిత్సలు నిర్వహించినట్లు తెలిపారు. సమావేశంలో మేనేజర్ స్వరాజ్‌కుమార్, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

విజ్ఞాన వికాసానికి గ్రంథాలయాలే కీలకం: వెన్నం శ్రీకాంత్‌రెడ్డి

- మహబూబాబాద్‌లో 59వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు ప్రారంభం



తొలి అక్షరం/మహబూబాబాద్ బ్యూరో, నవంబర్ 14: గ్రంథాలయాలు విశ్వవ్యాప్త విజ్ఞాన భాండాగారాలని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ వెన్నం శ్రీకాంత్‌రెడ్డి అన్నారు. 59వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను శనివారం మహబూబాబాద్‌లో ఆయన జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. సరస్వతీదేవి, చాచా నెహ్రూ, గ్రంథాలయ పితామహుడు ఎస్.ఆర్. రంగనాథన్ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా శ్రీకాంత్‌రెడ్డి మాట్లాడుతూ గ్రంథాలయాలు పుస్తక పఠన కేంద్రాలే కాకుండా విద్యార్థుల్లో విజ్ఞానం, ఆలోచనా శక్తి, సామాజిక స్పృహను పెంపొందించే కేంద్రాలని పేర్కొన్నారు. డిజిటల్ యుగంలోనూ పుస్తక పఠనానికి ప్రాధాన్యత తగ్గలేదని, ప్రతి ఒక్కరూ గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. అనంతరం 'మానవ జీవన విధానం నాడు, నేడు' అనే అంశంపై చిత్రలేఖనం పోటీ నిర్వహించారు.కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి తూర్పాటి శ్రీలత, లైబ్రేరియన్లు జి. విజేందర్, రుద్రారపు వీరేందర్, అథ్లెటిక్స్ అసోసియేషన్ అధ్యక్షుడు బొడ్డుపల్లి ఉపేంద్రం, పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు, గ్రంథాలయ సిబ్బంది, పాఠకులు, విద్యార్థులు పాల్గొన్నారు.



మునిగే సుస్మిత కుటుంబానికి శంకర్ నాయక్ పరామర్శ

తొలి అక్షరం/మహబూబాబాద్ బ్యూరో, నవంబర్ 14: మండలంలోని నడివాడ గ్రామానికి చెందిన మునిగే సుస్మిత మృతి చెందడంతో మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జి బానోత్ శంకర్ నాయక్ శనివారం ఆమె కుటుంబాన్ని పరామర్శించారు. మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించి, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. కుటుంబానికి న్యాయం జరిగే వరకు అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. ఆయన వెంట పలువురు బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.



షాద్‌నగర్ గ్రంథాలయంలో ఘనంగా నెహ్రూ జయంతి వేడుకలు

● గ్రంథాలయ వార్షికోత్సవాల్లో నెహ్రూకు ఘన నివాళి

● దేశ నిర్మాణంలో నెహ్రూ సేవలు చిరస్మరణీయం



తొలి అక్షరం/షాద్ నగర్, నవంబర్ 14: గ్రంథాలయ వార్షికోత్సవాలను పురస్కరించుకొని షాద్‌నగర్‌లోని గ్రంథాలయంలో భారత తొలి ప్రధానమంత్రి పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. వార్షికోత్సవాల్లో భాగంగా తొలి కార్యక్రమంగా నెహ్రూ జయంతిని నిర్వహిస్తూ ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా గ్రంథాలయ ప్రతినిధులు నెహ్రూ దేశానికి అందించిన సేవలను స్మరించుకున్నారు. స్వాతంత్ర్యానంతరం దేశ నిర్మాణంలో ఆయన కీలక పాత్ర పోషించారని, విద్యారంగం, పారిశ్రామిక రంగం, శాస్త్రసాంకేతిక అభివృద్ధికి పునాదులు వేశారని పేర్కొన్నారు. నెహ్రూ ఆశయాలు నేటి తరానికి స్ఫూర్తిదాయకమని తెలిపారు. గ్రంథాలయ వార్షికోత్సవాల సందర్భంగా విద్యార్థులు, యువతలో పఠనాసక్తిని పెంపొందించేలా పలు కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ చైర్మన్ మదన్‌మోహన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి క్యూ.సెట్ శ్రీనివాసులు, ఉపాధ్యక్షుడు నక్క బాలరాజ్, కోశాధికారి రవి గౌడ్, సంయుక్త కోశాధికారి కత్తి చంద్రశేఖర్, డైరెక్టర్లు శ్రీకాంత్, కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాల్లో వైద్య సేవల తనిఖీ







తొలి అక్షరం/హన్మకొండ ప్రతినిధి: హనుమకొండ జిల్లాలోని పలు ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాలను వైద్య ఆరోగ్య శాఖ అధికారులు సందర్శించి వైద్య సేవలు, వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమాన్ని పరిశీలించారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ అప్పయ్య న్యూ శాయంపేట పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసి రికార్డులు, రిజిస్టర్ల నిర్వహణను పరిశీలించారు. చిన్నారులకు నిర్దీత షెడ్యూల్ ప్రకారం టీకాలు వేయాలని సిబ్బందికి సూచించారు.జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డాక్టర్ కృష్ణారావు కరుణాపురం సబ్ సెంటర్, మడికొండలోని ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్‌ను సందర్శించారు. డిప్యూటీ జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ప్రదీప్‌రెడ్డి హసన్‌పర్తి అప్‌గ్రేడెడ్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో టీకాల కార్యక్రమాన్ని పర్యవేక్షించారు.ఈ సందర్భంగా డాక్టర్ అప్పయ్య మాట్లాడుతూ ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాలకు వచ్చే ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలని, గర్భిణులు, బాలింతలు, చిన్నారుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. ఆరోగ్య కార్యక్రమాల రికార్డులను ఎప్పటికప్పుడు సక్రమంగా నిర్వహించాలని ఆదేశించారు.

బక్కతండ ఇసుక ర్యాంపులో అక్రమ దందా!

- అధికారి సెలవులో ఉండగానే ఇసుక తరలింపు జోరు..
- పర్యవేక్షణ కరువైందంటూ ప్రజల ఆగ్రహం



తొలిఅక్షరం/నర్సింహులపేట నవంబర్ 14: నర్సింహులపేట మండలంలోని బక్కతండ ఇసుక ర్యాంపులో అక్రమ ఇసుక రవాణా సాగుతోందన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. సంబంధిత అధికారి ఒకరోజు ముందుగానే కూపన్ అనుమతులు జారీ చేయగా.. ఆయన సెలవులో ఉన్న రోజే ఇసుక తరలింపు జోరందుకోవడం పలు అనుమానాలకు తావిస్తోంది.అధికారి సెలవులో ఉంటే ర్యాంపులో పర్యవేక్షణ చూసుకునేదెవరు? నిబంధనలకు విరుద్ధంగా ఇసుక తరలింపు జరుగుతున్నా అడ్డుకునేవారు లేరా? అంటూ స్థానికులు ప్రశ్నిస్తున్నారు. అధికారుల పర్యవేక్షణ లోపమా.. సిబ్బంది నిర్లక్ష్యమా.. లేక తెరవెనుక మరేదైనా వ్యవహారం నడుస్తోందా? అని అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు.ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి బక్కతండ ఇసుక ర్యాంపులో ఆకస్మిక తనిఖీలు నిర్వహించాలని ప్రజలు కోరుతున్నారు. అక్రమ రవాణాపై సమగ్ర విచారణ జరిపి, నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

రాహుల్ గాంధీ దిష్టిబొమ్మ దహనం చేసిన బీజేవైఎం



తొలి అక్షరం/వలిగొండ, నవంబర్ 14:విద్యార్థులు, నిరుద్యోగ యువత సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ బీజేవైఎం మండల శాఖ ఆధ్వర్యంలో రాహుల్ గాంధీ దిష్టిబొమ్మను దహనం చేశారు. రెండు లక్షల ఉద్యోగాల భర్తీ, ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిల చెల్లింపు, స్కాలర్‌షిప్‌లు, మెస్ ఛార్జీల విడుదలపై ప్రభుత్వం సమాధానం చెప్పాలని నాయకులు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు మైసొళ్ల మత్స్యగిరి, బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షుడు బుంగమట్ల మహేష్, మందుల నాగరాజు, కీర్తి వెంకటేశం, దంతూరి అరుణ్, ఎర్రబోలు జంగయ్య, నాగేల్లి పాండు తదితరులు పాల్గొన్నారు.

నెహ్రూ సేవలు చిరస్మరణీయం: ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్



తొలి అక్షరం/షాద్‌నగర్, నవంబర్ 14: షాద్‌నగర్ మున్సిపాలిటీ పరిధిలో పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ జయంతి వేడుకలు నిర్వహించారు. ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ నెహ్రూ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. దేశ నిర్మాణంలో నెహ్రూ చేసిన సేవలు చిరస్మరణీయమని, పరిశ్రమలు, సాగునీటి ప్రాజెక్టులు, వ్యవసాయ అభివృద్ధికి పునాదులు వేశారని పేర్కొన్నారు. నాటి నాయకుల త్యాగాలను యువత ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్, శ్రీధర్, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

చిన్నారి చిరునవ్వులో చాచా నెహ్రూను చూసుకున్న ఎమ్మెల్యే

- బాలికకు నగదు బహుమతి అందించి ఆశీర్వదించిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్




తొలి అక్షరం/షాద్ నగర్, నవంబర్ 14: పిల్లల ప్రేమ, వారి చిరునవ్వంటే ఎంతో ఆనందమని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ చాటిచెప్పారు. చాచా నెహ్రూ జయంతి సందర్భంగా ఓ చిన్నారికి నగదు బహుమతి అందించి ఆప్యాయతను పంచుకున్నారు. షాద్‌నగర్ పట్టణంలోని 27వ వార్డులో శనివారం ఈ ఘటన చోటుచేసుకుంది.పట్టణంలోని 15వ వార్డుకు చెందిన బుర్ర నాగమణి పదేళ్లుగా ఒంటరిగా కుటుంబ బాధ్యతలు నిర్వహిస్తున్నారు. రేషన్ కార్డు లేక ఇబ్బందులు పడుతున్న ఆమె సమస్యను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లగా, వెంటనే స్పందించిన ఆయన అధికారులతో మాట్లాడి 24 గంటల్లోనే రేషన్ కార్డు మంజూరయ్యేలా చర్యలు తీసుకున్నారు. శనివారం ఆమెకు రేషన్ కార్డుతో పాటు బియ్యం అందజేశారు.ఈ సందర్భంగా నాగమణి కుమార్తె కల్పనను పలకరించి చదువు వివరాలు తెలుసుకున్నారు. నెహ్రూ జయంతి సందర్భంగా చిన్నారికి బహుమతి కొనుక్కోవడానికి నగదు అందజేశారు. బాగా చదువుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని ఆశీర్వదించారు. ఎమ్మెల్యే చూపిన ఆప్యాయత అక్కడి వారిని ఆకట్టుకుంది.

పంచాయతీ కార్యాలయమా..?: ఎమ్మెల్యే ప్రచార వేదికనా..?


గుబ్బగుర్తి గ్రామ పంచాయతీలో ఫోటోల ప్రదర్శనపై బీజేపీ యువ మోర్చా నేత రవితేజ పామర్తి అభ్యంతరం

రాష్ట్రపతి, ప్రధాని, గవర్నర్ చిత్రాలకు చోటేది..? అధికారిక ప్రోటోకాల్‌పై అధికారుల మౌనం ఎందుకు?



తొలి అక్షరం /కొనిజర్ల నవంబర్ 14: గుబ్బగుర్తిగ్రామ పంచాయతీ కార్యాలయం ప్రజా పరిపాలనకు వేదికగా ఉండాలా..? లేక రాజకీయ ప్రముఖుల ప్రచార కేంద్రంగా మారాలా..? గుబ్బగుర్తి గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఫోటోల ప్రదర్శన ఇప్పుడు రాజకీయ చర్చకు దారితీస్తోంది. కార్యాలయంలో ముఖ్యమంత్రి, స్థానిక ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ ఫోటోలు మాత్రమే కనిపిస్తుండగా, భారత రాష్ట్రపతి, ప్రధానమంత్రి, తెలంగాణ రాష్ట్ర గవర్నర్ చిత్రాలకు స్థానం కల్పించకపోవడంపై బీజేపీ రాష్ట్ర యువ మోర్చా నాయకుడు రవితేజ పామర్తి తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు.ప్రభుత్వ కార్యాలయాలు ప్రజలందరికీ చెందినవని, అవి ఏ ఒక్క పార్టీకి లేదా ప్రజాప్రతినిధికి వ్యక్తిగత ప్రచార వేదికలుగా మారకూడదని ఆయన పేర్కొన్నారు. రాజ్యాంగబద్ధమైన అత్యున్నత పదవుల్లో ఉన్న ప్రముఖుల చిత్రాల ప్రదర్శన విషయంలో అధికారిక మార్గదర్శకాలు, ప్రోటోకాల్ నిబంధనలను పాటించాల్సిన బాధ్యత అధికారులపై ఉందని అన్నారు.కేంద్ర ప్రభుత్వ నిధులు, పథకాలు, అభివృద్ధి కార్యక్రమాల ప్రయోజనాలను స్వీకరిస్తున్నప్పుడు కేంద్ర ప్రభుత్వానికి సంబంధించిన రాజ్యాంగబద్ధ పదవులకు తగిన గౌరవం కల్పించే విషయంలో నిర్లక్ష్యం ఎందుకని ప్రశ్నించారు. స్థానిక ఎమ్మెల్యే ఫోటోకు కార్యాలయంలో స్థానం కల్పించినప్పుడు, రాష్ట్రపతి, ప్రధానమంత్రి వంటి అత్యున్నత రాజ్యాంగ పదవుల చిత్రాల ఏర్పాటు విషయంలో ఎలాంటి నిబంధనలు పాటిస్తున్నారో అధికారులు స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు.గుబ్బగుర్తి గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఫోటోల ప్రదర్శనపై అధికారులు తక్షణమే స్పందించాలని, భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, తెలంగాణ రాష్ట్ర గవర్నర్ చిత్రాలను సంబంధిత ప్రభుత్వ ఉత్తర్వులు, అధికారిక మార్గదర్శకాలకు అనుగుణంగా ఏర్పాటు చేయాలని రవితేజ పామర్తి కోరారు. అదే సమయంలో ప్రస్తుతం అమల్లో ఉన్న ఫోటోల ప్రదర్శన నిబంధనలు, ప్రభుత్వ ఆదేశాలను ప్రజలకు వెల్లడించాలని డిమాండ్ చేశారు.ప్రభుత్వ కార్యాలయాల్లో రాజకీయాలకు అతీతంగా రాజ్యాంగ గౌరవం, పరిపాలనా మర్యాదలు పాటించాల్సిన అవసరం ఉందని, ఈ విషయంలో పంచాయతీ అధికారులు స్పష్టత ఇవ్వాలని ఆయన కోరారు.

24 గంటల్లో బంగారు గొలుసు చోరీ కేసు ఛేదింపు



తొలి అక్షరం/షాద్‌నగర్, నవంబర్ 14:షాద్‌నగర్‌లోని శ్రీకృష్ణ జ్యువెలర్స్‌లో 2.5 తులాల బంగారు పుస్తెల తాడు గొలుసు చోరీ కేసును పోలీసులు 24 గంటల్లో ఛేదించారు. సీసీటీవీ, సాంకేతిక ఆధారాలతో కుమ్మరి రాజమణి (45)ని అరెస్టు చేసి, చోరీ చేసిన గొలుసును స్వాధీనం చేసుకున్నారు. ఈ నెల 12న కస్టమర్‌గా వచ్చిన ఆమె సిబ్బంది దృష్టి మరల్చి గొలుసును అపహరించినట్లు పోలీసులు తెలిపారు. ఫ్యూచర్ సిటీ పోలీస్ కమిషనర్ డాక్టర్ తరుణ్ జోషి పర్యవేక్షణలో కేసును ఛేదించిన పోలీసు సిబ్బందికి రివార్డులు అందించనున్నట్లు అధికారులు వెల్లడించారు.

షాద్‌నగర్‌లో బాల బాలికలకు చదరంగ పోటీలు

- గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా ఈ నెల 19న చెస్ పోటీలు

తొలి అక్షరం/షాద్ నగర్, నవంబర్ 14: 59వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా షాద్‌నగర్ గ్రేడ్-1 గ్రంథాలయం ఆధ్వర్యంలో ఈ నెల 19న బాలబాలికలకు చదరంగ పోటీలు నిర్వహించనున్నారు. ఇందిరాగాంధీ జయంతిని పురస్కరించుకొని ఉదయం 9 గంటలకు పోటీలు ప్రారంభమవుతాయని చైర్మన్ మదన్‌మోహన్ రెడ్డి, జనరల్ సెక్రటరీ క్యూసెట్ శ్రీనివాస్ తెలిపారు. 15 ఏళ్లలోపు బాలబాలికలు పోటీల్లో పాల్గొనేందుకు అర్హులని పేర్కొన్నారు. విద్యార్థుల్లో ఏకాగ్రత, ఆలోచనా శక్తి, నిర్ణయ సామర్థ్యం పెంపొందించడమే లక్ష్యమన్నారు. ఆసక్తి ఉన్నవారు 9346843126 నంబర్‌కు ఫోన్ చేసి పేర్లు నమోదు చేసుకోవాలని నిర్వాహకులు కోరారు.

ప్రగతినగర్ బతుకమ్మ ఘాట్‌లో వైభవంగా రెండోరోజు కోటిదీపోత్సవం



తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో సాంబ నవంబర్ 14: ప్రగతినగర్‌లోని బతుకమ్మ ఘాట్‌లో శనివారం నిర్వహించిన రెండోరోజు కోటిదీపోత్సవ వేడుకలు భక్తిశ్రద్ధలతో, కన్నుల పండువగా సాగాయి. ఈ కార్యక్రమానికి కుత్బుల్లాపూర్ నియోజకవర్గ శాసనసభ్యులు కే.పి. వివేకానంద హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్తీక మాస పవిత్రతను చాటుతూ దీపాల వెలుగులతో బతుకమ్మ ఘాట్ ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రగతినగర్‌లో కార్తీక మాస ఆధ్యాత్మిక వైభవాన్ని మరింత ఇనుమడింపజేసేలా కోటిదీపోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించడం అభినందనీయమని పేర్కొన్నారు. ఇటువంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు ప్రజల్లో భక్తిభావాన్ని, ఐక్యతను పెంపొందిస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ ధనరాజ్, రంగరాయ ప్రసాద్, సాంబశివరెడ్డి, దండుగుల స్వామి,శివరెడ్డి, వై.ఎస్. తదితరులు పాల్గొన్నారు.



నిరసన హక్కును అడ్డుకోవడం ప్రజాస్వామ్య విరుద్ధం

తొలి అక్షరం/షాద్‌నగర్, నవంబర్ 14: భారత్ సమ్మిట్ పేరుతో దేశ వ్యతిరేక శక్తులకు వేదిక కల్పిస్తున్నారని బీజేవైఎం అసెంబ్లీ కన్వీనర్ పుట్నాల సాయికుమార్ ఆరోపించారు. రాహుల్ గాంధీ పర్యటనను నిరసిస్తూ హైటెక్స్ వద్ద శాంతియుత ధర్నాకు పిలుపునివ్వగా, పోలీసులు ముందస్తు అరెస్టులు చేయడాన్ని ఖండించారు. తనతో పాటు ఫరూఖ్‌నగర్ అధ్యక్షుడు వివేక్‌ను అరెస్టు చేశారని తెలిపారు. ప్రభుత్వ విధానాలను ప్రశ్నించడం, శాంతియుతంగా నిరసన తెలపడం ప్రజాస్వామ్యంలో ప్రతి ఒక్కరి హక్కని, యువత గొంతును నొక్కాలని చూస్తే బీజేవైఎం వెనక్కి తగ్గదని స్పష్టం చేశారు.

బాలల సమస్యలపై ప్రత్యేక గ్రామసభ



తొలిఅక్షరం/నర్సింహులపేట, నవంబర్ 14:నర్సింహులపేట గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో పిల్లల ప్రత్యేక గ్రామసభ నిర్వహించారు. విద్య, ఆరోగ్యం, పోషకాహారం, బాలల హక్కులు, పారిశుద్ధ్యంపై చర్చించారు. చిన్నారుల సమస్యలను గుర్తించి పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి అశోక్, ఉపసర్పంచ్ కాసాయాకయ్య, అంగన్‌వాడీ టీచర్లు, వార్డు సభ్యులు, పిల్లలు, గ్రామస్థులు పాల్గొన్నారు.

Editor Pastham Saidulu, Tholi Aksharam, PRGI No. TGMUL/25/A1386,Gmail: tholiaksharam@gmail.com , Printing : R.R. GRAPHICS, H.No. 1-8-747/11/45, Street No. 27, Near Sundaraiah Park, Nallakunta, Hyderabad, Cell No: 8074571329, Telangana State, India.